అన్ని చర్మ వ్యాధులకు అమృతాంజన్ వారి తామరమందునే వాడండి!

ఆంధ్రపత్రిక

అమృతాంజనము
అన్ని వ్యాధులకు
60 సంవత్సరములుగా పరిఢవిల్లినది!

THE ANDHRA PATRIKA- MADRAS. సంపుటం 42. సంచిక 341 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO శుక్రవారం 16-3-1956 Reg. No. M. 1118 6 పేజీలు 1 అణా

రూ2వేలకుమించినవ్యవసాయాదాయంపైహైద్రాబాదులోపన్ను

నిజామాబాద్‌లో జరిగిన భారత సేవక్ సమాజ్ మహాసభలో, భారత సాధు సమాజ్ అధ్యక్షుడు శ్రీ తుకడోజీ మహారాజ్ శ్రీ నెహ్రూతో ఏదో ముచ్చటిస్తున్నారు.

ఆపై 3500 కి రూపాయికి 9 పైసలు
5 వేలకు 36 పైసలు, ఆపైన 48 పైసలు

ఏప్రిల్ ఒకటినుంచీ అమలుచేయడానికి బిల్లు

[ఆంధ్రపత్రిక విలేఖరి]

హైదరాబాదు, మార్చి 14: వ్యవసాయాదాయాలపై పన్నులు విధించడంలో కొంత మార్పు చేయడానికి ఆర్థిక మంత్రి ఒక సవరణ బిల్లును నిన్న ప్రతిపాదించారు. ఈ మార్పు ఏప్రిల్ 1 నుంచీ వర్తిస్తుంది.

ఈ మార్పుప్రకారం: మొదటి రూ. 2 వేల ఆదాయంపై పన్ను ఉండదు. ఆపైన రూ. 3500 కు రూపాయికి 9 పైసలు, ఆపైన రూ. 5 వేలకు రూపాయికి 36 పైసలు, అంతకు పైబడిన ఆదాయాలపై రూపాయికి 48 పైసలు— పన్ను విధిస్తారు.

ద్వితీయ ప్రణాళికకు ధనం చేకూర్చుకొనడంలో అవలంబిస్తున్న విధానాల్లో ఇలా పన్ను పెంచవలసి వచ్చిందని ఆర్థిక మంత్రి శ్రీ వినాయకరావు విద్యాలంకార్ చెప్పారు.

మార్చి 1956 తో అంతమవుతున్న సంవత్సరంలో జరిగిన కొన్ని ఖర్చుల కోసం సమాహార నిధినుంచి రూ. 55178718 వాడు కొనడానికి సభ అనుమతి కోరుతూ ఆర్థిక మంత్రి ఒక బిల్లు ప్రతిపాదించారు.

యకరావు నేడు శాసనసభలో పద్దును ప్రతిపాదించారు.

ఈ పద్దుపై జరిగిన చర్చలో అమ్మకము పన్నుల వసూలుశాఖ, ఉద్యోగ విరమణ ఉపకార వేతనాల శాఖల కార్యకలాపాలను సభ్యులు నిశితంగా విమర్శించారు.

ఆర్థిక, గణాంక వివరాల, సుంకాల వసూలు శాఖల పద్దులపై మొత్తము 22 కోత తీర్మానాలు వచ్చినవి. కాని వోటింగు జరగకుండానే సమావేశం తెలికి వాయిదా పడ్డది.

కోత తీర్మానాలను ప్రతిపాదించుతూ కష్టమ్సుశాఖలో తగ్గించిన ఉద్యోగులకు ఇతరత్రా ఉద్యోగావకాశాలు చూపించనందుకు ప్రతిపక్షనాయకుడు శ్రీ వి. డి. దేశపాండే విచారం వెల్లడించి ఇట్లా విమర్శించారు. "అమ్మకం పన్ను వసూలు శాఖ సిబ్బంది రోజు రోజుకూ పెరిగి పోతున్నది గదా! కష్టమ్సు సుంకాల వసూలు శాఖలో తగ్గించిన వారికి ఇందులో ఉద్యోగాలు ఇవ్వరాదా?"

"మెల్లి మెల్లిగా అహార ధాన్యాలన్నింటి మీద పన్నులు వేస్తున్నారు. జీవితావసర వస్తువులపై ఇంకా ఇంకా పన్నులు విధించే బదులు విలాస వస్తువులపై ఇంకా ఎక్కువ పన్ను వెయ్యరాదా? ఉద్యోగంచేసే విరమించుకొన్న వారు "ఫిందస్" సరిగ్గా ముట్టుచూచుకోడం చాలా కష్టంగా ఉన్నది. కొత్తగా ఉద్యోగాలనుంచి విరమించుకొంటున్న వారికి ఫిందస్సు మంజూరు చేయించుకునే సందర్భంలో చాలా ఇబ్బంది పడుతున్నారు."

"అభివృద్ధి ఎంత జరిగినదీ నిగ్గు తేల్చే శాఖ పని సంతృప్తికరంగా లేదు

5 వ పేజీ 6 కాలం చూడుడు

తిరుక్కొచ్చి నాయకత్వం

మారిఉంటే స్థితి శృతి మించేదికాదు

న్యూఢిల్లీ, మార్చి 14: తిరుక్కొచ్చిలో అన్యోన్యపాలన తిప్పదని మరింత స్పష్టపడిపోయింది. కాంగ్రెస్ పార్టీ నుంచి చీలిపోయిన ఆరుగురు సభ్యులు తాము కాంగ్రెసు వాదులమేనని, కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని బలపరిచేది లేదనీ, తాము కోరేదల్లా పార్టీ నాయకత్వంలో మార్పేనని వివరిస్తూ అధిష్ఠాన వర్గానికి సందేశం పంపించారు. అయితే పిల్లి మొదట తిరువాన్కూర్ దక్షిణ తాలూకాలను ముద్రాసులో కలపటాన్ని ప్రతిఘటించి, మంత్రివర్గాన్ని ఆ సమస్యమీద రాజీనామా ఇవ్వాలని కోరినవారినీ, ఇప్పుడు నాయకత్వం మార్పు కావాలన్న వాదాన్ని అంగీకరిస్తే అవాంఛనీయమయిన వర్గాల ఒత్తిడికి లొంగిపోవటమే అవుతుందనీ అధిష్ఠానవర్గం భావిస్తున్నది.

ఈ కాంగ్రెస్ మహాసమితి ఉర్య తీసుకు నేందుకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులకు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఢేబర్ అధికారం ఇచ్చినట్లు కూడా తెలుస్తున్నది. ఇందువల్ల తిరిగి కాంగ్రెస్ మంత్రివర్గం ఏర్పడే అవకాశం లేదు.

ప్రజా సోషలిస్టుపార్టీ స్వయంగా కానీ, ఇతర పార్టీలతో కలిసికానీ మంత్రివర్గాన్ని ఏర్పాటుచేసే అవకాశం లేదనికూడా తేలిపోయింది. అందువల్ల ప్రత్యామ్నాయ మంత్రివర్గం ఏర్పాటుకు సాధ్యపడలేదని రాజప్రముఖ్ కొద్దిరోజుల్లోనే అధ్యక్షునికి చెప్పగలరని భావించక తప్పటంలేదు.

అధ్యక్షుని ప్రకటనమీద ఆరు నెలలు, ఆ తరవాతి పార్లమెంటు ఆమోదంమీద మరి ఆరు నెలలు కేంద్ర పాలన సాగవచ్చును. అట్లా జరిగితే 1957 లో అన్ని రాష్ట్రాలతోపాటుగా తిరుక్కొచ్చికూడా ఎన్నికలు జరపటం వీలవుతుంది.

ఛాద్‌బేట్ సంఘటన ఒప్పందం కిందికిరాదు

పాకిస్తానుకు ఢిల్లీ స్పష్టీకరణ

కరాచీ మార్చి 14: కచ్చి-సింధు సరిహద్దులో ఉన్న రాణ్ ఆఫ్ బాదుబఖూలులో ఛాద్ బేట్ లంకమీద ఇటీవల జరిగిన కమ్యూనిస్టు పాకిస్తాన్ ప్రభుత్వ విధానాలకు సంబంధించిన అంశం అయిందనీ, ఎందువల్ల పరిహారపు విధానాల పరిస్థితులనీ 1948లో జరిగిన ఒప్పందం దానికి వర్తిందనీ భారత ప్రభుత్వ పాకిస్తాన్ ప్రభుత్వానికి స్పష్టం పరచింది.

ఈ ఛాద్ బేట్ సంఘర్షణని 1948 ఒప్పంద ప్రకారం పరిష్కరించు కుందామని పాకిస్తాన్ ప్రభుత్వం చేసిన సూచనకు భారత ప్రభుత్వం ఈ జవాబిచ్చిందని విదేశాంగ కార్యాలయోద్యోగి నేడు ఒకరు వెల్లడించారు. ఢిల్లీ జవాబు నిర్మాణాత్మకంగా ఉన్నదని ఆయన అన్నారు.

ఛాద్ బేట్ సంఘర్షణ ఒక సంఘటనేకాని, విధానానికి సంబంధించిన వ్యవహారం కాదని పాకిస్తాన్ భారత ప్రభుత్వానికి తెలియజేసింది.

పాక్ విదేశాంగ మంత్రి ప్రకటన

తనకు తెలిందిందని పాకిస్తాన్ చెబుతున్న ఛాద్ బేట్ లంకకు భారతదేశం అదనపు సేనలను పంపినదన్న సంగతిని పాకిస్తాన్ ప్రభుత్వం జాగ్రత్తగా గమనిస్తున్నదని విదేశాంగమంత్రి శ్రీ హామీదుల్ హక్ చౌధరీ ఢాకాలో విలేకరుల గోష్ఠిలో ప్రకటించారు. ఛాద్ బేట్ దగ్గర సరిహద్దులను నిర్ణయించేందుకు సమావేశానికి రావలసిందని మేము భారత ప్రభుత్వాన్ని కోరినట్లుకూడా ఆయన తెలియజేశారు.

తూర్పు పాకిస్తాన్‌నుంచి హిందువుల వలస పెరగటాన్ని ప్రభుత్వం గమనిస్తున్నదనీ, అయితే పాకిస్తానుకు ఇస్లామిక్ రిపబ్లిక్ అని పేరు పెట్టటం దానికి కారణంకాదనీ ఆయనఅన్నారు.

పోలీసు ఉద్యోగుల సమావేశం

రాజస్థాన్, సింధు, బహావల్‌పూర్ ప్రాంతాల పోలీసు అధికారులు హైదరాబాదు (సింధు)లో సోమవారం సమావేశమయి పరిహార్దుపరిస్థితులనూ, బందిపోటు గుంపులను అణిచి వేసే సమస్యను చర్చిస్తారని తెలుస్తున్నట్లు బిక్ వార్త ఒకటి తెలుపుతున్నది. 1952 లో రాజస్థాన్‌నుంచి పాకిస్తానుకు పారిపోయి అక్కడినుంచి రాజస్థాన్‌లో దోపిడీలు సాగిస్తున్న జగ్గల్ సింగ్, బలవంత్ సింగ్‌ల ముఠాలను పట్టుకు నేందుకు సహకరించే విషయమైకూడా వీరు చర్చిస్తారు.

న్యూఢిల్లీ, మార్చి 14: శ్రీ జి. వి. మావలంకర్ అస్సెంబ్లీ సభ్యుడిగా 16 వ తేదీ శుక్రవారంనాడు ఉపన్యాసం తీసుకు వచ్చి, 17 వ తేదీ ఢాకా, ఆయన ఢిల్లీలో నివసించిన క్వార్టర్లలో వుంటారు. అతర్వాతి, భారాని యమునా నదిలో కలుపుతారు.

మనుష్యులు లాగే బళ్లు వద్దు

వర్తకులకు సలహా

కలకత్తా, మార్చి 14: కలకత్తా వర్తకులను సరుకులు మోయ్యడానికి రిక్షాలను, లాగుడు బళ్ళలనువాడవద్దని, వాటిస్థానే లారీలనుపెట్టుకోవలసిందని పశ్చిమ బెంగాలు ప్రభుత్వం హెచ్చరిస్తున్నది.

కేంద్రప్రభుత్వం కలకత్తాలో రిక్షా బళ్ళను క్రమంగా ఎత్తించి వేయవలసిందిగా రాష్ట్రప్రభుత్వాన్ని కోరింది.

సూనె శుద్ధి కర్మాగార నిర్మాణంలో ప్రమాదం

ఇద్దరి మరణం; ఒకనికి తీవ్రగాయాలు

(ఆంధ్రపత్రిక విలేఖరి)

విశాఖపట్టణం, మార్చి 15: ఇక్కడ కాలెక్స్ సంస్థ నిర్మిస్తున్న సూనెశుద్ధి కర్మాగారంలో, క్రేన్ చివరనుంచి మనుష్యులను ఇటూఅటూ మోసేతొట్టి ఒకటి ఒరిగిపోయి, ఇంజనీరు శ్రీ రాజేంద్రసింగ్‌జీ శ్రీ మనోజీ అనే మరొక సాంకేతికఉద్యోగి, క్రిందపడి వెంటనే చనిపోయారు. శ్రీ విల్సన్ అనే మరొక ఉద్యోగి తీవ్రంగా గాయపడ్డాడు.

ఇంజనీరు, పనివారు, ఉన్న తొట్టిని మోస్తున్న క్రేన్‌నుపట్టే కొన్ని తీలలు హఠాత్తుగా పడలిపోవడంతో, తొట్టి ఒరిగిపోయిందట.

గాయపడ్డ విలియంస్‌ను ఆస్పత్రిలో చేర్చారు. ఆయన మెల్లిగా కోలుకొంటున్నారు.

అగ్నేయాసియాకు సాంస్కృతిక బృందం

న్యూఢిల్లీ, మార్చి 14: శ్రీ పృథ్వీరాజకపూర్ నాయకత్వాన ఒక సాంస్కృతిక ప్రతినిధివర్గాన్ని అగ్నేయ ఆసియా దేశాలకు పంపడానికి భారత ప్రభుత్వం నిశ్చయించుకున్నారు. ఈ ప్రతినిధివర్గం బర్మా, సింగపూర్, లావోస్, కాంబోడియా, ఇండోనీషియా మొదలైన దేశాలకు వెడుతుంది.

దేశంలో పక్షిజాతులు అంతరించే ప్రమాదం

బొంబాయి మంత్రి హెచ్చరిక

బొంబాయి, మార్చి 14: "దేశంలో పక్షిజాతుల పరిస్థితి మరీ ప్రమాదకరంగా కనిపించక పోయినప్పటికీ, అవి అంతరించకుండా కాపాడేందుకు చర్యలు తీసుకోటం అవసరం. పక్షిజాతి సంరక్షణ సలహాసంఘం పూర్తిగా అంతరించబోతున్న పక్షిజాతుల్ని కాపాడేందుకూ, మొత్తంమీద పక్షిజాతులను కాపాడేందుకూ తగిన సలహాలను ఇవ్వకలుగుతుంది" అని బొంబాయి అటవీ శాఖమంత్రి శ్రీ కె. వి. చావన్ భారత వన్యమృగ సంరక్షణ సంఘంలో పక్షిజాతి సంరక్షణ విభాగం ద్వితీయ సమావేశాన్ని ప్రారంభిస్తూ హెచ్చరించారు.

ఈ విభాగంలో దేశంలో ఉన్న నిపుణులు అనేకమంది ఉన్నారు.

"మనదేశం పక్షిజాతుల్లో చాలా సమృద్ధమయిన దేశం. ప్రపంచంలో ఉన్న పక్షిజాతులన్నిటిలోనూ పదోవంతు ఇక్కడ ఉన్నవి. కొన్ని వేల జాతులు ఉన్నవి. ఇందులో పాలేవి, నూట్లాడేవి కూడా ఉన్నవి. 500 హేతుల పిట్టలు ప్రతికితా కాలం ఈ దేశానికి వచ్చి వెడుతూవుంటవి.

పక్షులు పొలాలకు చెరుపు చేసే పురుగులనుతిని వ్యవసాయదార్లకు తోడ్పడుతున్నవి. ఎలుకలు, ఉడతలు, కుందేళ్లు మొదలైనవి మితిమీరకుండా చేస్తున్నవి. వృక్షపరాగ సంపర్కానికీ, విత్తనాల వ్యాప్తికీ తోడ్పడుతున్నవి. మృతి కళేరాలు మొదలైన వాటిని తిని శుభ్రం చేస్తున్నవి. మనుష్యులకు ఆహారంగా ఉపయోగిస్తున్నవి. వీటిని నాశనం చేయటం అజ్ఞానంవల్ల జరుగుతున్నది." అని ఆయన హెచ్చరించారు.

ఫిల్ములు, పోస్టర్లు మొదలైనవాటిలో పక్షుల అవసరాన్ని రైతులకు తెలియజెప్పాలని ఆయన సూచించారు.

భారతప్రభుత్వ అటవీశాఖ ఇన్స్పెక్టర్ జనరల్ శ్రీ పి. ఆర్. రంగనాథన్ మాట్లాడుతూ జంతువులను గురించీ, పక్షులను గురించీ పిల్లలకు బోధించేట్లుగా విద్యాప్రణాళిక సవరించాలని సూచించారు.

మిడతల ప్రమాదం

న్యూఢిల్లీ, మార్చి 14: ఫిబ్రవరి 9 వ అంతమునే అర్థసేలలో మనదేశంలో మిడతలదండు జాడ ఏమీ తేదని ప్రభుత్వ ప్రకటన తెలియజేసింది.

మంత్రిగా శ్రీ ఓబులరెడ్డి ప్రమాణ స్వీకారం

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

కర్నూలు, మార్చి 15: శ్రీ కందుల ఓబులరెడ్డి ఆంధ్ర ప్రభుత్వంలో మంత్రిపదవి స్వీకరించారు. గవర్నరు శ్రీ త్రివేదీ సమక్షాన, ఇవాళ సాయంత్రం 5-30 గంటలకు ఆయన ప్రమాణస్వీకారం చేశారు.



మంత్రులు శాసన సభ్యులు, వివిధ శాఖల కార్యదర్శులు, శ్రీ ఓబులరెడ్డి మిత్రులు హాజరయ్యారు. ముఖ్యమంత్రి అభినందన లందచేస్తూ, ప్రధాన కార్యదర్శి ద్వారా సందేశం పంపించారు. ప్రమాణ స్వీకారానంతరం గవర్నరు, తదితర ప్రముఖులూ శ్రీ ఓబులరెడ్డిని అభినందించారు.

లోగడ, లోక్‌పార్టీ ప్రతినిధిగా శ్రీ॥ శ్రీ॥ నీరుకొండ రామారావు నిర్వహించిన అటవీ, వ్యవసాయ, పశువైద్యశాఖలనే శ్రీ ఓబులరెడ్డికి ఇవ్వడం ఒప్పగించారు.

గత ఎన్నికలలో, కమ్యూనిస్టులను ప్రతిఘటించడానికి ఐక్యసంఘటన నెలకొల్పడంలో, లోక్‌పార్టీ అధ్యక్షుడు శ్రీ ఓబులరెడ్డి ప్రముఖ భూమిక నిర్వహించారు.

శ్రీ ఓబులరెడ్డి జన్మస్థలం కర్నూలు జిల్లా కంధం తాలూకాలోని లింగాపురం. జననం 1911. కర్నూలు, మదనపల్లె, బందరులలో విద్యాభ్యాసం చేశారు. 1934 లో బి. ఎ. చదువుతూ స్వాతంత్ర్యోద్యమంలో ప్రవేశించారు. రైతు జనోద్యమాభివృద్ధికి చాలా కృషి చేశారు. అప్పట్లో దినపట్ల అన్నకగల విద్యార్థులకై వేసవి శాలాశిబిరం పెడప, శిక్షణ ఇచ్చారు. రాయలసీమలో ఏర్పడిన ఘోరక్షామంనుంచి ప్రజలను రక్షణ కల్పించడానికి విశ్రాంతి లేకుండా కృషి చేశారు. ఆ పర్యటనలోనే కౌలు ప్రమాదానికి గురి అయినారు. 1940 లో పన్నుల విధింపును ప్రతిఘటిస్తూ ఆందోళన జరిపి, రెండేళ్లు కారాగారం అనుభవించారు. తిరిగి 42 ఆగస్టు ఉద్యమంలో పాల్గొని 1945 ఆగస్టు వరకూ జైలులో ఉన్నారు.

1947 నుండి 51 వరకూ శ్రీ ఓబులరెడ్డి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. శ్రీ ఎన్. జి. రంగా కాంగ్రెసునుండి వైదొలగి కృషికార్ లోక్‌పార్టీ నెలకొల్పినపుడు, ఆయన గూడా అందులో చేరారు గత ఎన్నికల సమయంలో ఐక్య కాంగ్రెసు సంఘటన స్థాపనకు, దరిమిలా, లోక్ పార్టీ కాంగ్రెసులో విలీనం కావడానికీ కూడా శ్రీ ఓబులరెడ్డి చాలా కృషిచేశారు. ఎన్నికలలో మార్కాపురం నియోజకవర్గంనుంచి శాసనసభకు ఎన్నికయ్యారు.

ఆంధ్రజిల్లాల పునర్నిర్మాణం

విశాలాంధ్ర ఏర్పడిన తర్వాతనే

కర్నూలు, మార్చి 15: "ఆంధ్ర రాష్ట్ర మేర్పడినతరువాత జిల్లాల పునర్నిర్మాణం విషయమై కొంత ఆందోళన జరిగింది. ఈ సమస్యను విపరంగా పరిశీలించి రెవెన్యూబోర్డు స్పష్టంగా కొన్ని ప్రతిపాదనలు చేశాయి. రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణసంఘం సిఫారసుల ప్రకారం సరిహద్దులనిర్ణయం జరగాకనే రెవెన్యూబోర్డుచేసిన ప్రతిపాదనలను పరిశీలించుతాం" అని 1956-57 బడ్జెట్‌లో జిల్లాల పరిపాలనపద్దులు రూ. 2,40,89,300 మంజూరుచేయమని కోరే పద్దును శాసనసభలో ప్రతిపాదించుతూ రెవెన్యూమంత్రి శ్రీ కె. చంద్రమౌళి నేడు శాసనసభలో అన్నారు. శాసనసభ ఈ పద్దును ఆమోదించింది.

వచ్చే ఆర్థికసంవత్సరంలోగా తునితాలూకా, గ్రామాలన్నింటిలోకూడా జాతీయవికాస కార్యక్రమాలు అమలు జరగవచ్చని మంత్రి యీ సందర్భంలో సూచించారు.

నాగుపాము యొక్క విచిత్రనటన - ప్రజల భయభ్రాంతచకిత పారవశ్యము!
పాత్రధారణకు తగిన నటీనటులు - సముచిత పాత్రనిర్వహణ!
ఏ.వి.ఎం వారి
నాగులచవితి
[ప్రత్యేకంగా తెలుగులో తీయబడినది]
ఇప్పుడు విజయవాడ దుర్గాకళామందిరంలో, నెల్లూరు కేష్ మహాల్‌లో, మద్రాసు సెలెక్ట్‌లో
మరియు విశాలాంధ్రలో మాత్రమే 60 కేంద్రాలలో నడుస్తూంది
AVM ప్రొడక్షన్సు
G.H.RAO

సెలెక్ట్ లాట్ రోజ్ 3 లక్షలు యిత్తుడు కడుగుతూంది.....
వి.వి.ఎం. నాగులవవిత్తి
రకం
వాళ్లు ఎక్కువ దిగుబడి నిచ్చేవి

వాల్మీకి రామాయణం
(ఆంధ్రపత్రికలో ప్రకటించింది)
సుందరకాండ
వెల రు. 2-8-0
శ్రీనివాస శిరోమణి
147/4, కాలాలీ నగరు,
రాయపేట, మద్రాసు-14.

గుర్తుంచుకోండి!
ఫోన్: 4419

DIAMOND BEEDIES
Madras-12.

హైగ్రేడ్ ఇనుపలోహం 10,000 టన్నులు మద్రాసు హార్బర్ వద్దకు, లేదా గని హెడ్ వద్దగానీ వెంటనే కావలెను. తక్కువ ధరను బాక్సు నెంబరు 571, C/o ఆంధ్రపత్రిక, మద్రాసు-18 వ్రాయగోరుచున్నాము.

అప్పులు: బాకట్లు, తనఖాలు లేకుండా మీ సంతకంపై రు. 1,000/- వరకు ఇవ్వబడును. వందమందికిపైగా ఋణంపొందియున్నారు. ఇంగ్లీషులో వ్రాయండి: Bombay Mercantile Co., Bombay-23.

ఎలిఫెంట్ బ్రాండ్ రీప్రెడింగ్ వారిని మీ పైర్లకు కొత్త ఆకృతిని, జీవాన్ని ఇస్తుంది.
కాలికట్ టైర్ రిట్రెడింగ్ కో.,
బందరు రోడ్డు, విజయవాడ-2.

కాశ్మీరు శాలువ
రు. 2-8-0.
మాత్రమే
96" × 54"
కాలకు కాశ్మీరు శాలువలు 2-8-0
పోస్టేజీ అదనం. స్టాకు పరిమితంగా ఉంది.
విలాసం ఇంగ్లీషులో వ్రాయండి:
KASHMIRI SHAWL HOUSE,
Durgiana (A. P. M.) Amritsar

విజయవాడ ఏ. వి. ఆర్. స్టూడియో నుండి నంబూర్‌లోని ట్రాన్సిమిటింగ్ స్టేషనుకు టెలిఫోన్ అనెండర్ గ్రౌండ్ కేబుల్ వేయుటకు, సాండర్డు పైజులో 1,10,000 జోళవాలీ ఇటుకల సప్లయికి టెండర్లు కోరుతున్నారు. పని సుమారు మొత్తం ఖర్చు రు. 20,000. స్పెసిఫికేషనుల వివరాలు, అవసరమైన డ్రాయింగులు కావలసినచో, డివిజనల్ ఇంజినీర్, టెలిగ్రాఫ్స్ కర్నూలు, వారినుండి పొందగలరు. టెండరులు తీసుకొనుటకు ఆఖరు తేదీ 16-4-56. DA-446 (10)

మద్రాసు కార్పొరేషన్
బహిరంగ ప్రకటన
విషయం: పన్ను-ఆస్తిపన్ను-1956-57 సం॥ నకు అస్సెస్సుమెంట్ రివిజన్.
ఈ క్రింద పేర్కొన్న డివిజనులలో 1956-57 సం॥ నకు ఆస్తిపన్ను అస్సెస్సుమెంటు సాధారణ రివిజన్ చేయబడినదని, మద్రాసు సిటీ మున్సిపల్ ఆక్టు 1, షెడ్యూల్ IV, 2 వ నిబంధన క్రింద బహిరంగంగా తెలియపరచట మైనది. రిప్పన్ బిల్డింగులలోని కార్పొరేషన్ (రెవిన్యూ డిపార్టుమెంట్) ఆఫీసులో, పనిచేయు రోజులలో ఉ. 11 గం. నుండి సా. 5 గంటలమధ్య, అందుకు సంబంధించిన పుస్తకాలను తనిఖీ చేసుకోవచ్చును.
డివిజనులు:
1. కొత్త చాకలిపేట.
2. రాయపురం.
3. సింగారతోట.
7. చేపిన్‌బిల్డింగ్.
8. పెద్దనాయకన్‌పేట.
9. సెవన్‌వెల్స్.
14. కొత్తవాల్ బజార్.
17. పూళై.
21. ఆయనవరం.
24. కోసపేట.
ఈ నోటీసు ప్రకటించిన తేదీనుండి 15 రోజులలో కార్పొరేషన్ ఆఫీసుకు రివిజన్ దరఖాస్తులు చేరినట్లయితే పరిశీలింపబడును. కంపెనీ శాలూనులయితే 30 రోజులలోగా చేరవలెను. అస్సెస్‌మెంట్‌లో పెంపుదల వున్న ప్రతిక్షేపు విషయంలో, ఒక ప్రత్యేక నోటీసు జారీ చేయబడును. అట్టి అస్సెస్‌మెంట్ కేసులలో 15 రోజుల, లేదా 30 రోజుల కాల పరిమితి, అట్టి నోటీసు యజమానికి, లేదా ఉంటున్న వారికి (Occupier) సర్వు చేసిన తేదీ నుండి లెక్కగట్టబడును.
ఎన్. శంకరన్, ఎం. ఎ., ఎల్. టి.
16-3-1956, యాక్టింగ్ కమీషనర్.

రజాకార్ ప్రభుత్వం వశపర్చుకున్న ఆస్తులు
హైద్రాబాద్, మార్చి 14: హైదరాబాదులో పోలీసు చర్యలకు ముందు లాయక్ అలీ ప్రభుత్వం వశపరుచుకున్న కాంగ్రెసువారి ఆస్తులను వారికి తిరిగి ఇప్పించవలసిందిగా మరాట్వాడాలోని ఔరంగాబాదు జిల్లా కలెక్టరుకు హైద్రాబాదు ప్రభుత్వం ఉత్తర్వులు పంపించింది.

కావలెను
శ్రేష్ఠమైన మా భవాని కార్పెట్లకు, జెడ్ షీట్లకు, అర్టుశిల్కు చీరలు వగైరాలకు మంచి కమీషన్ మీద ట్రావెలింగ ఏజెంట్లు కావలెను. వివరములకు ఇంగ్లీషులో వ్రాయండి: M/S Jagadeesh Textiles, P O. Box 6, Komarapalaiyam. (via) Bhavani, Erode S. Rly.

ఆంధ్ర విజ్ఞానము
Telugu Encyclopaedia
*ప్రసాదిగారు పాలవిరచితము:-ఆంధ్ర భాషలో వెలువడిన సంపూర్ణవిజ్ఞాన సర్వస్వమిదియొక్కటే. కీ॥ శే॥ డాక్టరు కట్టమంచి రామలింగారెడ్డిగారు తమ పీఠికలో "బాలసూర్య ప్రసాదాంధ్ర విజ్ఞాన సంహితి"యని ప్రశంసించిన గ్రంథరాజము. అధికవ్యయప్రసాలపై ప్రకటింపబడినది. సర్వ విషయములను గూర్చి అకారాది క్రమముగ వివరణములు పొందుపరుపబడినవి. ఇంటింటనుండవలసినది. కళాశాలలకు, పాఠశాలలకు అమూల్యనిక్షేపము.
7 సంపుటములు సాదా బైండు. రు. 56. పూ॥ రి॥ క్యా॥ రు. 63. ప్రాప్తిస్థానం:- ఆంధ్ర విజ్ఞానకార్యస్థానము, గంజాం వారివీధి, కాకినాడ. (బాంచి: (దేవిడి.)

మచిలీపట్నం డి॥ మునసబ్ కోర్టులో
O. P. 5/1956
పిటీషనరు:- వాసా శేషావుతారం.
రెస్పాండెంటు:-చిట్టూరి శీతారామమ్మ.
పిటీషనరు పినతిండ్రిగారయిన వాసా రామోహనరావుగారు యెట్టి వీలు వ్రాయకుండా బందరు జగన్నాథపురంలో 2-11-55 తేదీన కాలధర్మము చెందినారు గనుక వారికి రావలసిన ప్రాంతికోటు బాకీలు, డివిడెండ్లు షేర్లు, పిన్‌చన్ వగయిరాలు తాను ముఖ్యవారసును గనుక తనకు యిప్పించవలసినదిగా వారసు సర్టిఫికెటుయిప్పించుటకు పై నెంబరున పిటీషన్ దాఖలు చేసినారు సదరు పిటీషన్ వాయిదా 20-3-56 తేదీకి వాయిదా అయివుండి యిందు విషయమై ఆక్షేపణ కలవారు ఆరోజున 11 గంటలకు పై కోర్టువారి యెదుట హాజరుకావలెను. లేనియెడల పరోక్షముందు విచారించ బడునని యిందుమూలంగా తెలియపర్చబడినది.
మద్దూరి వెంకటసుబ్బారావు,
వాది అడ్వొకేట్. బందరు, 5-3-56.

ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్.
వాటాదార్లకు నోటీసు.
ఇందు మూలముగా తెలియజేయునదేమనగా, దిగువ విషయములు వ్యవహరించుటకు బ్యాంకు యొక్క 52 వ సాధారణ సర్వసభ్య సమావేశము మచిలీపట్టణము కంటోన్మెంటు రోడ్డునందలి బ్యాంకు రిజిస్టర్డు ఆఫీసునందు 1956 మార్చి 31 వ తేదీ శనివారంనాడు సా 4-45 గంటలకు జరుగును.
1. 1955 డిశెంబరు 31-వ తేదీనాటి డైరెక్టర్ల నివేదికను, ఆడిటు చేయబడిన బ్యాలెన్సు షీటును, ఆ తేదీతో అంతమైన సం.పు లాభనష్టపు అకౌంటును స్వీకరించుట.
2. డివిడెండు డిక్లేర్ చేయుట.
3. బ్యాంకు ఆర్టికిల్స్ ఆఫ్ అసోసియేషను యొక్క 94 వ ఆర్టికిల్ క్రింద రిటైరగుచున్న, శ్రీ మద్ది సుదర్శనం, శ్రీ దంటు సూర్యారావు, శ్రీ పిల్లారి శెట్టి పార్థసారథి నాయుడుగార్ల స్థానములలోను, వీరి తిరువాతి అత్యధిక కాలముఆఫీసులోనుండినవారిలో ఐచ్ఛికముగ రిటైరగుచున్న శ్రీయస్. రామాచారిగారి స్థానములలోనూ, నలుగురు డైరెక్టర్లను ఎన్నుకొనుట. విరమింపనున్న డైరెక్టరులు తిరిగి ఎన్నుకొనబడి నర్హులు.
4. ఈ సంవత్సరమునకు ఆడిటర్లను నియమించి పారితోషికమును నిర్ణయించుట. విరమింపనొనుచున్న ఆడిటర్లు (1) మెసర్సు, బ్రహ్మయ్య అండ్ కో., (2) మెసర్సు. సి. హెచ్. వి. లక్ష్మయ్య అండ్ కో., తిరిగి నియమింపబడ గోరుచున్నారు.
ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్ సభ్యుల రిజిష్టరు 1956 మార్చి 21 సోమవారం నుండి 1956 ఏప్రిల్ 7 శనివారం వరకు (రెండు దినములు చేర్చుకుని) మూసియుంచబడునని యు, ఆ రోజులలో షేర ట్రాన్సఫరులు రిజిష్టరు చేయబడవనియు ఇందు మూలముగా తెలియజేయడమైనది.
బోర్డువారి అనుమతిని,
ఏ॥ శ్వరపురామచంద్రమూర్తి, జనరల్ మేనేజరు. మచిలీపట్టణము, 14-3-56.

సూ:-31-12-55 వ తేదీతో అంతమయిన అర్ధసంవత్సరమునకు డివిడెండు వారంట్లు మేరుహోల్డర్ల రిజిష్టర్డు అడ్రసులకు 9-4-1956 తేదీనగాని అటు తరువాతగాని పంపబడును. మేరుహోల్డర్ల అడ్రసులలో మార్పు లేదైనవున్నయెడల వెంట నే బ్యాంకుకు తెలుప ప్రార్థన.



రాజమండ్రిలో సైకిలు రిక్షాలు
రోడ్ల బాగుసేతకు ఏర్పాట్లు
రాజమండ్రి, మార్చి 11: పురపాలక సంఘ అవసర సమావేశం యీ నెల 9 తేదీ సాయంత్రము శ్రీ పోతుల వీరభద్రరావు అధ్యక్షతను జరిగింది.
పట్టణంలో సైకిలు రిక్షాలు చాలా ఎక్కువయి, బాటసారులకు చాలా అడ్డంకుగా వుంటున్నాయనీ, అందులో చాలా బళ్ళు పన్ను కట్టకుండా తిరుగుతూ వున్నట్లు తెలుస్తున్నదనీ, అవన్నీ చూసి లైసెన్సులు పరిమితం చేయాలనీ, పన్ను కట్టకుండా వున్నవాటిని పరిశీలించి పన్ను రాబట్టుకోవాలనీ తీర్మానించారు.
ముఖ్యరాజవీధిని వెడల్పు చేసే పనిని ఆదరణలో పెట్టేందుకుగాను శ్రీ పి. తిరుపతిని ప్రత్యేకాధికారిగారు రు 1500 బిల్ మక్తా గౌరవ వేతనంపై నియమించాలని, వారి క్రింద పని చేయడానికొక టైపిస్టునూ ఒక జవానునూ నియమించాలనీ తీర్మానించారు.
ఆర్యాపురం-తుమ్మలాపల్లి ముఖ్య మురుగుకాల్వ (నల్లచానెలు) రివెటింగు చేయడానికి వచ్చిన టెండరు రు 35466 కు ఆమోదించారు.
కార్మికుల జీతాలు కనీసము రు 30 యేర్పాటు చేయడానికి తిమ ఆమోదం తెల్పారు (స్వ. వి.)

వీరేశలింగం ఉన్నత పాఠశాల నూతన భవనం
రాజమండ్రి, మార్చి 11: రాష్ట్రీ విద్యాశాఖాధికారి శ్రీ గుమ్మళ్ల రంగారావునాయుడు నిన్న వీరేశలింగం ఉన్నతి పాఠశాల అదనపు భవనానికి ప్రవేశోత్సవం చేశారు. సంస్థ కార్యదర్శి శ్రీ యానం రెడ్డి వెంకట్రావు, ప్రధానోపాధ్యాయులు శ్రీ యం. వి. జగన్నాథరావు (శ్రీ రంగారావును పూల మాలాలంకృతుల చేసి నూతనభవన ప్రవేశోత్సవం జరుపవలసిందిగా కోరారు.
శ్రీ రంగారావు భవనప్రవేశోత్సవం జరుపుతూ ప్రస్తుతి విద్యార్థులలో విద్యార్జనపట్ల ఆసక్తిలోపమూ, ఉపాధ్యాయులు విద్యార్థులపట్ల వ్యక్తిగతంగా శ్రద్ధతీసుకోక పోవటమూ, తుదకు విద్యాపద్ధతి యే విమర్శలకు గురి కావడమూ గురించి కూట్లాడారు. నూతనంగా అమలు జరుపబోయే విధానాలనువివరించి చెప్పారు. స్వ. వి.

కాటూరు ప్రాంతంలో అభివృద్ధి కేంద్రం
కాళహస్తి, మార్చి 8: ఈ తాలూకాలో జాతీయ అభివృద్ధి పథకానికి కాటూరులో నిన్న ప్రారంభించేశారు. బోర్డు ప్రాథమిక పాఠశాల భవనానికి శంకుస్థాపన శ్రీ యాగంటి శేంకుస్థాపన చేశారు. శ్రీ బలరాంరెడ్డి పతాకోత్సవం చేశారు.
సభకు శ్రీ బలరాంరెడ్డి అధ్యక్షత వహించారు. అధ్యక్షులు మాట్లాడుతూ ప్రథమ ప్రణాళిక సాధించిన విజయాలను పేర్కొన్నారు. జాతీయ విశాల కేంద్రాల ప్రాముఖ్యం వివరించారు. సుంజూరైన మొత్తాలను సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు. ఈ ప్రాంతానికి 3 సంవత్సరాలకు రు 7½ లక్షలు మంజూరు చేశారని తెలిపారు.
శ్రీ యాగంటి ప్రసంగిస్తూ గ్రామస్థులు స్వయం సహాయం ఎక్కువగా చేసుకోవాలన్నారు. అభివృద్ధి కార్యక్రమాలపాలన సమీక్షించారు.
శ్రీ డి. వి. రాఘవరెడ్డి, శ్రీ శ్రీనివాసులురెడ్డి, ప్రాథమిక పాఠశాలకు స్థలం వుచితంగా యిస్తామని ప్రకటించారు. శ్రీ శ్రీనివాసులురెడ్డి రు 1116 విరాళం ప్రకటించారు.
వ్యవసాయ పశు ప్రదర్శనం ఏర్పాటు చేశారు. సాయి సమాజం వారు సంగీత కచేరి ఏర్పాటు చేశారు.

ఏలూరులో ప్రజా పోలీసు సంబంధాలు
ఏలూరు, మార్చి 9: జిల్లా పోలీసు ప్రజా సంబంధ సంఘానికి యీ ఉదయం శ్రీయం. ఆర్. పాయ్‌అధ్యక్షతన ప్రారంభం జరిగింది. పలువురు అధికార అనధికార ప్రముఖులు పాల్గొన్నారు.
డి. యస్. పి. శ్రీ విక్టర్ మాట్లాడుతూ యిట్టి సంఘాల ప్రయోజనాలు వివరించారు. అధికారులు ప్రజలతో ఐక్యత పెంపొందించి, నేరాలు, తగాదాలు, జరుగకుండా కృషిచేయాల్సిన ఆవశ్యకత వివరించారు. ముఖ్యంగా మద్యనిషేధం అమలులో సహాయపడగలదని చెప్పారు. నేరాలు కనుగొనేందుకుజరుగుతున్న కృషిని సమీక్షించారు.

అగ్నిబాధితులకు సహాయం
ఏలూరు, మార్చి 9: గత నెలలో బయ్యారపుపేటలో సంభవించిన అగ్నిప్రమాదములో స్థానిక సహాయ సంఘం రు 600 విలువగల నిత్యావసరాలు పంచిపెట్టారు. ఈ సందర్భములో శ్రీ నెట్టెం ఆదినారాయణ అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. శ్రీ మాలే వెంకటనారాయణ శ్రీ మాలే కృష్ణరావు శ్రీ నంబూరి శ్రీనివాసరావు ఉపన్యసించారు. జిల్లా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి బట్టలు పంచిపెట్టారు.

రాష్ట్ర వార్తలు
ఏలూరు
శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ పశ్చిమ గోదావరిజిల్లా భారత సేవక సమాజమునకు కార్యదర్శిగా నియమితులైనారు.
చిత్తూరు
మార్చి 11 నాడు శ్రీ గురప్పనాయుడు అధ్యక్షతన సహకార గృహనిర్మాణ సంఘ డైరెక్టర్ల ఎన్నిక జరిగింది. శ్రీయుతులు జి. గురప్పనాయుడు, ఎమ్. సింగరాచార్లు, టి. ఎస్. రామచంద్రన్, కె. రామస్వామి అయ్యంగార్, కె. సుబ్బరామయ్య, జోసఫ్ ఎన్నికయ్యారు.
అమ్మనబ్రోలు
గుంటూరు జిల్లా వైద్యశాఖాధికారి శ్రీ కె. రామనాథం యీ నెల 11 ఉదయం ఇచటికి వచ్చారు. ఈ గ్రామంలో త్వరలో ఏర్పాటు కానున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వసతిగల అద్దె భవనాలు పరిశీలించి వెళ్లారు.
శివరాత్రి రోజున శివాలయంలో ఉత్సవం, భజన కాలక్షేపం జరిగినవి. రాత్రి ప్రభలు ఊరేగినవి. శ్రీ యర్రగుంట వెంకట సుబ్బయ్య అన్నదానం చేశారు.
మలకపల్లి
పట్టిసీమ శివరాత్రి ఉత్సవ సందర్భంలో రాణా ప్రతాప్ బాలభట బృందం శ్రీ వి. వి. ఎస్. ప్రకాశరావు, శ్రీ ఎస్. నరసింహం, అగ్నిర్యాన ప్రశంసనీయకృషి చేసినది. కేంద్రానికి వారు తగు సదుపాయాలు చేశారు.
తిరుపతి
రాష్ట్రీయ స్వయంసేవక సంఘం నాయకుడు పరమ పూజనీయ శ్రీ మాధవ రావ్ సదాశివ గోల్వాల్కర్ 51 వ జన్మదినోత్సవం ఈ నెల 8 వ జరిగింది. సభకు డాక్టరు పి. టి. జగన్నాథరావు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు కొంపెల్ల దక్షిణామూర్తి, టి. వేణుగోపాల రెడ్డి, పి. రామచంద్రమూర్తి, మోహనరంగం, కె. కృష్ణమూర్తిగార్లు ప్రసంగించారు.
పెనుకొండ
రాష్ట్రీయ స్వయంసేవక సంఘం సర్ సంఘ చాలక్ శ్రీ ఎమ్. ఎస్. గోల్వాల్కర్ 51 వ జన్మదినోత్సవ సభ శ్రీ పి. టి. శ్రీనివాసాచారి అధ్యక్షతన జరిగింది. శ్రీ బి. అన్నాచార్యులు ప్రార్థన చేశారు. శ్రీయుతులు డి. సూర్యప్రకాశ రెడ్డి, జి. జానకిరాము కర్మ గారలు ప్రసంగించారు.
గుంటూరు
త్యాగబ్రహ్మ గానసభ ఆధ్వర్యాన దండియ పంతులు హాలులో కేరళ సోదరీమణుల నాట్యప్రదర్శన జరిగింది. శ్రీ దువ్వూరి నరసరాజు ప్రసంగించారు. బ్రిటిష్ ఇండియా టుబాకో కంపెనీ లండను ప్రతినిధులు త్యాగబ్రహ్మ గానసభకు రూ 1 వెయ్యి బహూకరించారు.
వరంగల్లు
శ్రీ మాధవరావు సదాశివరావు గోల్వాల్కర్ (రాష్ట్రీయ స్వయంసేవక సంఘ అధినేత) 51 వ జన్మదినోత్సవం మార్చి 8 సాయంకాలం జరిగినది. శ్రీ కాసుగంటి రాజేశ్వరరావు అధ్యక్షత వహించారు.
శ్రీయుతులు చలమచర్ల రంగాచార్యులు, విశ్వనాథ వెంకటేశ్వర్లు, నారాయణరావు తిదితిరులు గురూజీకి సంపూర్ణ ఆయురారోగ్యాలు కలుగాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి జేజేసేవా నిరతినీ ప్రశంసించారు.
పామర్రు
రచయితలసభ శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావు అధ్యక్షతన జరిగింది. శ్రీ తోనగంటి దుర్గామల్లి భార్జునరావు కార్యదర్శి నివేదిక సమర్పించారు. శ్రీయుతులు టి. వి. సుబ్బయ్య, టి. వి. వి. ప్రసన్నారావు చావలి వెంకటేశ్వరరావు, నరసింహంగారలు ప్రసంగించారు. శ్రీ వి. వి. సుబ్బయ్య పద్యాలు పఠించారు. ముక్కొల్లరాజా, వావిళ్ల వెంకటేశ్వర శాస్త్రిగారల మృతికి సంతాపం ప్రకటిస్తూ తీర్మానాలు చేశారు. శ్రీ దుర్గా మల్లిఖార్జున రావు వందన సమర్పణ చేశారు.
సూళ్లూరుపేట
రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం నాయకుడు శ్రీ గోల్వాల్కర్ 51 వ జన్మదినోత్సవం సందర్భంలో శ్రీ పి. వీరస్వామి చెట్టి అధ్యక్షతన సభ జరిగింది. శ్రీ సి. శ్రీనివాసరావు ప్రసంగించారు. శ్రీ బి. రామాంజనేయులు వందన సమర్పణ చేశారు.
కాళహస్తి
రమ్యన్ సహాయంతో ఆధునిక యంత్ర పరికరాల వుపయోగం ద్వారా వ్యవసాయక్షేత్రం నెల కొల్పడానికి అనువైన స్థలం పరిశీలించేందుకు శ్రీ యం. లాల్ అధ్యక్షతన నియమించిన ఉన్నతాధికార సంఘం యిక్కడకు వచ్చింది. కలెక్టరు శ్రీ యాగంటి స్వాగతి మిచ్చారు. తిరువాతి పల్లం ఫిర్కా నల్లి కాళహస్తి, వెంకటగిరి తాలూకాల సరిహద్దు ప్రాంతాలు చూశారు
ఒంగోలు
ఎ. ఇ. యం. శిక్షణ పాఠశాల రజతోత్సవం యిటీవల జరిగింది. రెవరెండ్. శ్రీ కె. పి. మార్టిన్ అధ్యక్షత వహించారు. శ్రీ జి. గాబిల్ ప్రసంగిస్తూ ఆటలపోటీల ప్రాముఖ్యం వివరించారు.

మాజీమంత్రులు
ఎక్కువైతే
రహస్యాలు
బహిర్గతం
కర్నూలు, మార్చి 14: శాసనసభ సభ్యులలో మాజీ మంత్రులు ఎంతో ఎక్కువ మంది ఉంటే అంతే ఎక్కువగా పరిపాలనా నిర్వహణాశాఖ తెరవెనక నిజంగా ఏమి జరుగుతున్నదీ బయటపడుతుందని రాజా సాగి సూర్యనారాయణరాజు ఈ వేళ శాసనసభలో అన్నారు.
శాశ్వత పద్ధతితో పనిచేస్తున్న సివిల్ ఉద్యోగులు ఇదివరకటి మంత్రి మండలి నిర్ణయించిన కార్యనిధానాలలో కొన్నింటిని అటంకపరిచారని శ్రీ పి. తిమ్మారెడ్డి ఆరోపించగా రాజా సాగి సూర్యనారాయణరాజు పైవిధంగా వ్యాఖ్యానించారు. ఆయన ఇంకా యిట్లా చెప్పారు:
"లోగుటు సమాచారం ప్రాతిపదికగా నేదురుతితిమ్మారెడ్డి గతిరెండుమార్లు జిల్లలో శ్రీయుతులు కూర్మయ్య, ఎస్. బి. పి. పట్టాభిరామారావు గారలు ప్రసంగించినట్లు కనిపిస్తుంది."
ప్రస్తుత మంత్రిమండలి సభ్యుల అభిప్రాయ భేదాలను శ్రీ కూర్మయ్య తన ప్రసంగంలో ప్రస్తావించారు. ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యావిధానంలోని లోపాలను శ్రీ పట్టాభి రామారావు ప్రస్తావించారు.
విశాలాంధ్ర యేర్పాటు కావడంలో మాజీమంత్రులు ఇంకా ఎక్కువ వత్తారు కనుక మా ఉత్సుకత ఇంకా బాగా అప్పుడు నెరవేరుతుందనుకుంటాను. అని శ్రీ సూర్యనారాయణరాజు ఆవగా సభి గొల్లున నవ్వారు.
ప్రస్తుతం ఆంధ్ర శాసనసభలో మాజీ మంత్రులు అయిదుగురున్నారు.

మంత్రుల ఆజ్ఞలు
వృథా
మాజీ మంత్రి
అనుభవం
కర్నూలు, మార్చి 14: మంత్రులు యీయాలందించే కార్యవిధానాలను అమలు చేయడంలో కాలయాపన చేసి చేయవలసిన దేమీ చెయ్యక, శాశ్వతంగా ఉండే ఉద్యోగులు ఆటంకాలు కలిగిస్తారని ఆంధ్రప్రభుత్వ వ్యవసాయశాఖ మంత్రిగా ప్రకాశం మంత్రిమండలిలో పనిచేసిన శ్రీ పి. తిమ్మారెడ్డి యీ వేళ శాసనసభలో అన్నారు.
ఈ మంత్రిమండలి ఎన్నాళ్లు అధికారంలో ఉంటుందనే నైరాశ్యతోనే వివిధ శాఖల కార్యదర్శులు పనిచేస్తారని తాను అధికారంలో ఉన్న 18 నెలల్లో తనకు తోచిందని శ్రీ తిమ్మారెడ్డి వివరించారు.
ఇంకా ఇట్లా చెప్పారు: "ఉదాహరణగా ఒక విషయం చెబుతాను. లంక భూములపై నామమాత్రంగా 4 అణాల శిస్తు వసూలు చెయ్యాలని ప్రకాశం మంత్రిమండలి చేసిన నిర్ణయం కార్యదర్శుల కోపగ్రస్త నైరాశ్యవ్యవహారమయింది. అంతేకాదు. ప్రజలు, శాసన సభ సభ్యులు వచ్చి తమ కష్టాలను మంత్రులకు చెబుతారు. మంత్రులు కూడా తమకష్టాలను ఇతరులకు చెప్పుకొనవలసి ఉంటుందని నా అనుభవం."
బారువరేవు అభివృద్ధి
కర్నూలు, మార్చి 14: శ్రీకాకుళం జిల్లాలోని కళింగ పట్టణం రేవును పర్యవేయించి బారువ రేవును పునరుద్ధరించి బాగుచేయించే పథకాలను కేంద్రప్రభుత్వానికి రాష్ట్రప్రభుత్వం సిఫార్సు చేశారు.
శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ఒక ప్రశ్నకు సమాధానంగా సముద్ర రేవుల శాఖమంత్రి చెప్పారు. వీటిలో మొదటి దానికి రు 10 వేలు, రెండవదానికి రు 50 వేలు ఖర్చని అంచనా వ్రాసినట్టుకూడా మంత్రి వివరించారు.

చెన్నేకొత్తపల్లిలో అభివృద్ధి పథకం
అనంతపురం, మార్చి 9: చెన్నేకొత్తపల్లిలో జాతీయ అభివృద్ధి పథకాన్ని ప్రారంభించారు.
పల్లెప్రజల సర్వతో ముఖాభివృద్ధికి ప్రభుత్వం గట్టిగా నిశ్చయించుకున్నదంటూ సమాజ వికాస జాతీయ వికాస విస్తరణ పథకాల ప్రయోజనాలను ఉపముఖ్యమంత్రి వివరించారు. గ్రామసులు స్వశక్తిపై ఆధారపడాలని, అభివృద్ధి కార్యక్రమాలపాలు ఖర్చును సగంభాగం భరిస్తే మిగతా సగం ప్రభుత్వం యిస్తుందనీ చెప్పారు.
పాఠశాల అదనపు భవనాలకు, శంకుస్థాపన చేశారు. పేదలకు భూముల పట్టాలను, వ్యవసాయ పశుప్రదర్శనలలో గెలుపొందిన వారికి బహుమతులు పంచారు.
శ్రీ పప్పూరిరామాచార్యులు, శ్రీ ఎ. చిదంబరరావు, శ్రీ టి. రామచంద్రారెడ్డి, కలెక్టరు శ్రీ కొంపెలరావు ప్రసంగించారు.
శ్రీ రాఘవచార్యులు వందన సమర్పించారు.

ఆకాశవాణి
శనివారం, మార్చి 17
విజయవాడ
ఉ॥ 6-50 స్వాగతం 6-55 ప్రసార విశేషాలు 7 తెలుగువా. 7-15 మద్రాస్ (బి) వలె 8 ఆంగ్ల వా.
మ॥ 1 (బి) వలె 1-30 (ఎ) వలె 1-40 హిందీ వా. 1-50 తెలుగు వా. 4 వనితావాణి (వత్రిపాఠిస్త్యం సావిత్రి) ప్రతిమ (ప్రసంగం) చిల్లరగి రాజ్యలక్ష్మి.
సా॥ 5-30 ఇవటూరి విజయేశ్వరరావు - వయొలిన్ 6 ఉభయకుశలోపరి 6-15 ప్రాంతీయ వా. 6-25 స్థానిక ప్రకటనలు 6-30 గ్రామ॥ కార్యక్రమం బొంగరాలాట, (పల్నాటి వీరచరిత్ర) కార్యక్రమము 7 తెలుగు వా. 7-15 నాటిక 7-30 నాటకోత్సవము కాంతి రేఖ (నాటిక) రచన: అమరేంద్ర పటేనటులు సి. హెచ్. మల్లసూంబ, జె. శేషు, శిష్టా ఆంజనేయశాస్త్రి, ఎం. బి. కె. బి. ప్రసాద్ రావు 8 పటేల్ భానా లక్ష్మీకాంత 8-30 రేడియో న్యూస్ రీల్ (ఢిల్లీ) 8.40 సుస్వర శివరాం 9 ఆంగ్ల వా. 9-15 రాగ ప్రసారం - వయోలిన్ 9-30 అ॥ భా॥ సంగీత కార్యక్రమం - శాస్త్రీయ సంగీతం - కె. బి. సుందరాంబాళ్ 11 ప్రసార సమాప్తి.
మద్రాసు (ఎ)
ఉ॥ 6.50 స్వాగతం 6-55 కార్యక్రమ వివరణ 7 వాద్యసమ్మేళనం 7-15 తమిళ వా. 7-30 ఆర్. కమలా, ఇందిర 8 వేణువు.
మ॥ 1 మహిళామండలి-నృత్య సంగీతం - వివరములను చిత్రిస్తూ ప్రసంగం 1-30 (తి) 1-40 హిందీలో వా॥ 1-50 (తి) 2 తమిళమున వా॥ 2-10 (బి) వలె 2-15 కె. జానకి 2-45 (తి) 4 (బి) వలె.
సా॥ 5-30 సి. కె. సౌందర్ రాజన్ వయొలిన్ 6 సంగీతపాఠం 6-15 ప్రాంతీయ వా॥ 6-25 జి. కీ॥ 7 భక్తిగీతాలు 7-15 తమిళమున వా॥ 7-30 కె. ఎస్. రామనారాయణ అయ్యర్ ఆర్. ఎస్. గోపాలకృష్ణన్ వయొలిన్ కోయంబత్తూరు రామస్వామి మృదంగం 8-30 (తి) 8-40 తమిళ ప్రసంగం 8-55 విరామసంగీతం 9 కథాకాలక్షేపం సి. సరస్వతీబాయ్ 10 పాశ్చాత్య సంగీతం 10-30 ప్రసారసమాప్తి.
మద్రాసు (బి)
ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 ఉదయగానము (తి) 7-30 బాలానందం 8 ఆంగ్లమున వార్తలు.
మ॥ 1 గీతమాలిక 1-30 ఆంగ్లమున వా॥ 1-40 (తి) 1-50 తెలుగున వా॥ 2 వీణ 2-15 పిల్లలకు (తి) 4 పిల్లలకు (ఆం) 4-30 పాశ్చాత్యసంగీతం (తి).
సా॥ 5-30 (ఎ) వలె 6 ఆంగ్లమున వా॥ 6-15 ప్రాంతీయ వా॥ 6-25 లలితగీతం 6-30 గ్రామ॥ కార్యక్రమం 7 తెలుగున వా॥ 7-15 నాటిక 7-30 (ఎ) వలె 8 తమిళ నాటిక 8-30 రేడియో న్యూస్ రీల్ (ఢిల్లీ) 8.40 వాహనయోగం (ప్రసంగం) ఎస్. ఆర్ చందూర్ 8-55 విరామసంగీతం 9 ఆం. వా. 9.15 మద్రాసు రాష్ట్రాభివృద్ధి (ప్రణాళికలు (ఆం. ప్రసంగం) 9-30 అ॥ భా॥ సంగీత కార్యక్రమం కె. బి. సుందరాంబాళ్ 11 ప్రసారసమాప్తి.
హైదరాబాద్
ఉ॥ 6-50 సుప్రభాత్ 6-55 కార్యక్రమ వివరణ 7 తె వా. 7-15 జయలక్ష్మి సంతానం 7.45 కన్నడ వా. 8 ఆం వా. 8-15 హిందీ వా. 8.40 గీత్, ఘజల్ 8-45 భజన్.
మ॥ 12-30 శాస్త్రీయసంగీత్ (తి) 12.50 మరాటీ వా. 1 జయలక్ష్మి సంతానం 1.30 వాద్యసమ్మేళనం (తి) 1.50 తె వా.
సా॥ 5-30 ఎ. నాగేశ్వరరావు, గీతావళి 5-45 వి. ఎస్. లక్ష్మీనారాయణ్, 6 కన్నడమున కార్యక్రమం 6-30 దసరాపదగళు (తి) 6-40 స్థానిక ప్రకటనలు 6-45 గీతావళి ఎ. నాగేశ్వరరావు, 7 తె వా. 9-15 గ్రామసీమ 7-45 భజన్ 8 భూసార సంరక్షణ (ఆం ప్రసంగం) డి. వి. జి. కృష్ణమూర్తి, 8-15 ఘజల్, గీత్ 8-30 భజన్, 8-45 ఘజల్ గీత్ 9 ఆం వా. 9-15 ఉర్దూ వా. 9-30 అ॥ భా॥ సంగీత కార్యక్రమం (ఢిల్లీ) 11 ప్రసారసమాప్తి.

పసుమర్తి పాఠశాల
చిలకలూరిపేట, మార్చి 10: నర్సారావుపేట తాలూకా పసుమర్తి గ్రామంలోని హిందూ హాయర్ ఎలిమెంటరీ

మారిషస్ తెలుగువారికి ఉపాధ్యాయులే లేరు

ఆకాశవాణిలో గూడా తెలుగు రాదని శ్రీ పైడయ్య విచారం

మద్రాసు, మార్చి 14: "మారిషస్‌లో నలభైవేలమంది ఆంధ్రులు ఉన్నారు. తెలుగు చెప్పే ఉపాధ్యాయులుమాత్రం లభించడంలేదు. ఇంతవరకు ఆంధ్రదేశంనుంచి ఒక్క ఉపాధ్యాయుడు కూడా రాలేదు. ఇతర భాషలవారికి సులువుగా ఉపాధ్యాయులు లభిస్తున్నారు. తెలుగువారికి మాత్రం తెలుగుదనాన్ని నిలుపుకొనడం కష్టమవుతున్నది. చివరకు భారత రేడియో నుంచి విదేశాల్లో ఉన్న ఆంధ్రులకోసం ప్రత్యేక ప్రసారాలు కూడా జరగటంలేదు" అని మారిషస్ ఆంధ్ర మహాసభ ఉపాధ్యక్షుడు శ్రీ కాళ్ళ రామస్వామి పైడయ్య ఆంధ్ర పత్రిక విలేఖరితో చెప్పారు.

శ్రీ పైడయ్య మార్చి 20 న కర్నూలు వెళ్తున్నారు. అక్కడి ఆంధ్ర మంత్రులను చూస్తారు.

మారిషస్‌లో 40 వేల ప్రవాసాంధ్రులు

మారిషస్‌లోని ఆంధ్ర మహాసభకు ఏటా జరిగే సాధారణ ఎన్నికలు గత ఫిబ్రవరి 27 వ తారీఖున జరిగాయి. ఈ క్రింది కార్యవర్గం ఎన్నిక అయింది.

అధ్యక్షులు, శ్రీ గంగన వీరాస్వామి ఉపాధ్యక్షులు శ్రీ యస్. కె. రామస్వామి పైడయ్య, కార్యదర్శి సోమనాథ చిన్నయ్య, సహాయ కార్యదర్శి, ఆర్. సోమన్న, కోశాధికారి, యస్. లక్ష్మీనారాయుడు, సహాయ కోశాధికారులు, శ్రీయుతులు యస్. దుర్గన్న, టి. కామయ్య, ఆడిటరు, శ్రీయుతులు యల్. ఏ. పుల్లయ్య, యల్. మూరయ్య, సభ్యులు, శ్రీయుతులు తిరుపతి అప్పడు, ఏ. మాదయ్య, ఏ. కృష్ణపాడు, యస్. శ్రీగన్న, యస్. మున్న, యస్. రామస్వామి, ఏ. యమ్. మన్న, ఏ. గంగులు. మారిషస్ ఆంధ్ర మహాసభ అక్కడి ఆంధ్రుల్లో స్నేహ భావాలను పెంపొందించటం ధ్యేయంగా ఏర్పడ్డ సంఘం. మహాసభ కార్యకలాపాలు ముఖ్యంగా అక్కడి తెలుగువారిలో సాంఘిక సంక్షేమంతోపాటు, తెలుగు సంస్కృతిని వ్యాపింపజేయటం, గ్రంథాలయాలను, పాఠశాలలను మరియు ఇతర ధర్మసంస్థలను స్థాపించటంద్వారా అక్కడివారికి తెలుగు విద్యను బోధించుట.

మహాసభకు ద్వీపంలోని వివిధప్రాంతాలలో శిక్షణాశాలలున్నాయి. ఇది 18 పాఠశాలలను నిర్వహిస్తున్నది. వీటిలో తెలుగు, హిందీ భాషలను బోధిస్తారు. అనేక గ్రంథాలయాలను, క్లబ్బులను, వృత్తులను ఆరంభించింది. అన్నిట్లోకీ పెద్ద ధర్మశాల మారిషస్ రాజధాని నగరం, పోర్టులూయిలో ఉన్నది. ఎవరు వచ్చినప్పటికీ యీ ధర్మశాలలో ఆశ్రయం లభిస్తుంది.

ఈ సంఘానికి అనుబంధంగా ఆంధ్ర సాహిత్య సంఘం, ఆంధ్ర మహిళా సభ ఉన్నాయి.

మారిషస్ హిందూమహాసముద్రంలో, ఆఫ్రికా తూర్పుతీరానికి దూరంగా ఉన్న బ్రిటిష్ వలసప్రాంతం. ఇక్కడ 8 లక్షల పైచిలుకు జనాభా ఉన్నారు. వీరిలో భారతీయులు, 835327 మంది ఉన్నారు. ఉత్తరాది (హిందీ మాట్లాడే) వారు 170827; మహమ్మదీయులు 70000; తమిళులు 50000; ఆంధ్రులు 40000; మహారాష్ట్రులు 5000.

ప్రభుత్వ ఉద్యోగాలలో భారతీయులు ఉన్నత పదవుల్లో ఉన్నారు. తోటలను పెంచేవారు, పెద్ద వ్యాపారస్థులు ఉన్నారు. కొంతమంది ఇంకా యితర వృత్తులను గూడా చేసుకుంటున్నారు. మొత్తం 104 మంది డాక్టర్లు 56 మంది న్యాయవాదుల్లో నూటా 30 మంది భారతీయ వైద్యులు, 20 మంది భారతీయ న్యాయవాదులు ఉన్నారు. రెండు సుప్రీంకోర్టు న్యాయమూర్తులలో ఇద్దరు భారతీయులు.

పరిపాలనా విధానం

మారిషస్ ద్వీపం ఒక గవర్నర్ పరిపాలనలో ఉన్నది. దీనికి చట్టనిర్మాణ సభ, చట్ట పరిపాలనా సభ, (ఎగ్జిక్యూటివ్, లెజిస్లేటివ్ కౌన్సిల్స్) కూడా ఉన్నాయి. రెండు సభలలోనూ భారతీయులు ఉన్నారు.

పరిశ్రమలు

ఇక్కడ చెరకు ముఖ్య పరిశ్రమ. 1954 సంవత్సరంలో రిలుకుల టన్నుల చెరకు పండింది. ఇంకా, తేయాకు, పొగాకు, కలబంద (కిత్తి) నార, సబ్బు తయారీ, అగ్గి పెట్టెల పరిశ్రమలు కూడా చెప్పుకో దగ్గవి.

ఈ ద్వీపతైశాల్యం మహారు 716 చదరపుమైళ్ళు. 140 మైళ్ళ సముద్ర తీరం ఉన్నది.

వాతావరణం

ఈ ద్వీపంలో చక్కని వాతావరణం ఉండటంతో ఆఫ్రికా మెడగాస్కర్ నుంచి అనేక మంది వస్తూ ఉంటారు. యాత్రీకులు బాగా వస్తూ ఉన్నారు.

కొలంబో, మద్రాసు, కలకత్తాల నుంచి మారిషస్‌కు 10, 12 రోజుల్లో చేరుకోవచ్చును.

ఇక్కడి భారతీయులకు యితర జనాభాకు మాదిరిగా, పౌర, రాజకీయ హక్కులు ఉన్నాయి.

ఉపాధ్యక్షులు, శ్రీ పైడయ్య వ్యాయశాఖలో అధికారిగా పనిచేస్తున్నారు. ప్రస్తుతం వీరు 6 నెలలు సెలవులో ఉన్నారు. ఈ సెలవులలో శ్రీ పైడయ్య మద్రాసునుంచి బ్రిటన్‌కు వెళ్తున్నారు.

ఢిల్లీకి మౌంట్‌బాటన్ దంపతులు రాక

న్యూఢిల్లీ, మార్చి 14: బ్రిటిష్ నౌకాదళాధిపతి లార్డ్ మౌంట్‌బాటన్ సతీసమేతంగా వచ్చారు.

స్వతంత్ర భారత ప్రథమ గవర్నర్ జనరల్, జనరల్, కడపటి బ్రిటిషు రాజప్రతినిధి అయిన లార్డ్ మౌంట్‌బాటన్‌కు విమానాశ్రయం దగ్గర అనేకమంది పౌరులు లార్డ్ మౌంట్‌బాటన్ జిందాబాద్ అనే నినాదాలతో స్వాగతం ఇచ్చారు.

ప్రధాని శ్రీ నెహ్రూ, శ్రీమతి ఇందిరాగాంధీ, భారత ఉపాధ్యక్షుడు డా॥ రాధాకృష్ణన్ ప్రభృతులు మౌంట్‌బాటన్ దంపతులకు స్వాగతం చెప్పారు.

తదనంతరం లార్డ్ మౌంట్‌బాటన్ కేంద్ర మంత్రులను, సాయుధ బలాధిపతులను కలుసుకున్నారు. భారతనౌకాదళంలో రియర్ ఎడ్మిరల్‌గా నియమితుడయిన శ్రీ రామదాస్ కటారిని అభినందించారు.

పార్లమెంటులో ప్రశ్న

లోక్‌సభలో నిన్న మౌంట్‌బాటన్ రాక విషయంలో చిన్న వాగ్వివాదం జరిగింది. ఆయనకు స్వాగతం ఇచ్చేందుకు రాదలచుకున్న పార్లమెంటు సభ్యులు ముందుగా పేర్లు తెలియజేయాలని ఒక సర్క్యులర్ ను పార్లమెంటరీ వ్యవహారశాఖ పంపించారు.

"ఏ కారణంవల్ల ఇటువంటి సన్మానం లార్డ్ మౌంట్‌బాటన్‌కి ఇస్తున్నారు? ఆయన మాజీ గవర్నర్ జనరల్ అనా?" అని శ్రీ హెచ్. వి. కామత్ ప్రశ్నించారు.

ఆకస్మాత్తుగా ఇటువంటి ప్రశ్నలు వేయవద్దని సభాపతి ప్రశ్నను తోసిపారేశారు.

నలుగురు భారత పౌరుల అపహరణ

తూర్పు పాక్ పోలీసులచే

కలకత్తా, మార్చి 14: పాకిస్తాన్ పోలీసులు నిన్న బోన్‌గామ్ వద్ద భారతి భూభాగంలోకి ప్రవేశించి నలుగురు గ్రామస్తులను ఎత్తుకొనిపోయారని తెలుస్తున్నది.

కొద్దిరోజుల క్రిందట 6 ఆవులు పాకిస్తాన్ వైపు నుండి విరోన అనే భారత సరిహద్దు గ్రామములో ప్రవేశించి పరిపైనున నాశనం చేశాయనీ, అప్పుడు వీరు ఆ ఆవులను ఒక పశువుల పాకలో బంధించారనీ యీ వార్త చెప్తున్నది.

నిన్న పాకిస్తాన్ పోలీసులు యీ గ్రామంలో ప్రవేశించి 2 ఆవులతోపాటు నలుగురు గ్రామస్థుల్ని గూడా ఎత్తుకొనిపోయారు.

శ్రీలంకకు అమెరికా ఆర్థికసహాయం

కొలంబో, మార్చి 13: శ్రీ లంక (సింహళం)కు అమెరికా ఇవ్వదల్చిన 50 లక్షల డాలర్ల ఆర్థికసహాయానికీ, ఇక్కడ శ్రీ లంక, అమెరికా ప్రతినిధులమధ్య సమాలోచనలు ప్రారంభమైనాయి.

ఈ ఆర్థికసహాయాన్ని ఏయే ప్రాజెక్టులకు వినియోగించాలో పంథి పత్రంలో ముందే నిర్ణయిస్తారట.



అభినందన సభలో—డా॥ టి. వి. యస్. చలపతిరావు, శ్రీ యస్. జి. రంగా, శ్రీ వి. వి. గిరి, శ్రీ విశ్వనాథ సత్యనారాయణ, శ్రీ రామకృష్ణ, శ్రీ శివరామప్రసాద్.

బంగారు పళ్లెంపై పద్యాలు వ్రాసి, దానితోపాటు దంతపుబొమ్మను శ్రీ రామకృష్ణకు, కవిరాజు శ్రీ పెన్మత్స సత్యనారాయణరాజు బహూకరిస్తున్నారు.

ద్వితీయ ప్రణాళికలో పారిశ్రామికాభివృద్ధి

శ్రీ రామకృష్ణ పట్టిపూర్తి సభలో శ్రీ రంగా హితవు

విజయవాడ, మార్చి 12: ద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో శ్రీ వెలగపూడి రామకృష్ణ దక్షిణ భారత ప్రాంతంలో పారిశ్రామికాభివృద్ధికి సమగ్రమైన కృషిని చేయాలని, పనివారిని బాగా కూడగట్టుకొని దేశాభివృద్ధికి ప్రయోజనకరమైన శ్రమ సాగించాలని శ్రీ యన్. జి. రంగా హితవు చెప్పుతూ, శ్రీ రామకృష్ణకు అలాటి శక్తి కలగాలని ఆశించారు.

శ్రీ వెలగపూడి రామకృష్ణ షష్ట్యబ్దిపూర్తి ఉత్సవాలు ఉయ్యూరులో జరిగాయి. ఉత్సవాలకు కేంద్ర మాజీ కార్మిక మంత్రి శ్రీ వి. వి. గిరి అధ్యక్షతన సభ నిర్వహించారు. వివిధ పారిశ్రామిక సంస్థలను స్థాపించినందుకు శ్రీ రామకృష్ణను అభినందించారు. ఆయన ఏ పని ఆరంభించినప్పటికీ కష్టపడి కృషి చేస్తారని శ్రీ గిరి అన్నారు. తాను 1937, 1946లో మద్రాసు రాష్ట్ర కార్మిక మంత్రిగా ఉన్నప్పుడు, శ్రీ రామకృష్ణ తివిబద్ద పరిశ్రమల డైరెక్టరు, లేబరు కమిషనరు డెవెలప్‌మెంటు కమిషనరు, యింకా అనేక హోదాలలో పని చేశారనీ, ఆయా శాఖల నిర్వహణలో ఎంతో ఉత్సాహం, పట్టుదల సామర్థ్యం చూపుకుదనం ప్రదర్శించారని శ్రీ గిరి, ఆయన ప్రతిభను వివరించారు.

శ్రీ గిరి యింకా యిలా చెప్పారు: "మూడ్‌ఖండ్ ప్రాజెక్టు ఆరంభం కావటానికి శ్రీ రామకృష్ణ కారకులు. స్వాతంత్ర్యం రాకముందు శ్రీయుతులు, విశ్వేశ్వరయ్య, సుభాష్ బాబు, తనతోపాటు శ్రీ రామకృష్ణకు గూడా ప్రణాళికా సంఘంలో సంబంధం ఉండేది."

ఈ ఉత్సవాలకు శ్రీ యన్. జి. రంగా ప్రారంభోత్సవం చేశారు. కటక్ నుంచి కోయంబత్తూరు వరకు షుమారు నాలుగు వేలమంది యీ ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఉత్సవం ఆరంభించే ముందు నాగపూర్ హైకోర్టు న్యాయమూర్తి కీ. శే. శ్రీ కాసలేంద్ర రావు స్మృతికి రెండు నిమిషాలు నిశ్శబ్దంగా ఉన్నారు. తరవాత శ్రీ రంగా మాటలాడుతూ కీ. శే. శ్రీ కాసలేంద్ర రావుకు జోహారు లర్పించారు. శ్రీ రంగా శ్రీ రామకృష్ణతో తమ పరిచయం విషయమై చెప్తూ ఇలా అన్నారు: దక్షిణాదిలో మనం గర్వించదగ్గ నిర్మాణాత్మక మేధావులు యిద్దరే ఉన్నారు. ఒకరు శ్రీ రామకృష్ణ: యింకొకరు కోయంబత్తూరు ప్రముఖ పారిశ్రామికులు శ్రీ జి. డి. నాయుడు. మేం ఆక్స్‌ఫర్డ్‌లో ఉండేటప్పుడు శ్రీ రామకృష్ణ నాకు గురువుగా ఉండేవారు. తరవాత మేం భారతదేశానికి తిరిగివచ్చిన తరవాత గాంధీయంగా నేను ఆయనకు గురువు అయ్యాను." తరవాత ఒక పద్యాన్ని శ్రీ రామకృష్ణకు బహూకరించారు. దీనిమీద ఆయనపై రచించిన పద్యాలను చదివారు. ఈ పళ్లెం ఉంచిన దంతపు పెట్టెమీద చెరకు, యంత్రాలయాల సమూనాలను చక్కగా చిత్రించారు. దీన్ని తెలుగు ఉన్నతిపాఠశాల పండితులు శ్రీ పి. సత్యనారాయణరాజు శ్రీ రామకృష్ణకు సమర్పించారు. శ్రీ రాజు తాము రచించిన రామకృష్ణ జీవితచరిత్రనుంచి కొన్ని భాగాలను శ్రావ్యంగా చదివారు.

శ్రీ రామకృష్ణకు ఆయన భార్య శ్రీమతి దుర్గాంబకు అనేకమంది పారిశ్రామిక వేత్తలు సన్మానపత్రాలను సమర్పించి వారికి పూలమాలలు వేశారు.

ఈ ఉత్సవాలకువచ్చిన అతిథులందరికి ఆహ్వానసంఘం విందుచేశారు. తరవాత కూచిపూడి బృందం నృత్య నాటక ప్రదర్శనాలు జరిగాయి.

విజయవాడ సిమెంటు కంపెనీ ఉద్యోగులు

ఆంధ్ర సిమెంటు కంపెనీ ఉద్యోగులు శ్రీ రామకృష్ణ షష్ట్యబ్ది పూర్తి ఉత్సవాన్ని జరిపారు. సభకు శ్రీ వి. వి. గిరి అధ్యక్షతవహించారు. సాయంత్రం అతిథులకు తేనీటివిందు జరిగింది. తరవాత ఉయ్యూరు వాస్తవ్యులు నిర్మల సోదరీమణులు భరతనాట్యం చేశారు.

షష్ట్యబ్ది పూర్తి ఉత్సవసందర్భంలో యీ క్రింది సంస్థలు, ప్రముఖులు సందేశాలను పంపించారు. తెలుగు భాషా సమితి, జయపూరు పంచదార కంపెనీ జయపూరు మైనింగ్ సిండికేటు, కె. సి. పి. కె. ఐ. సి. ఉద్యోగి బృందం (ఉయ్యూరు), ఉయ్యూరు పంచాయతీ అధ్యక్షుడు సభ్యులు, శ్రీ నూరపనేని శివయ్య.

పమ్మటి సోదర కవులలోని శ్రీ కన్నెకంటి వీరభద్రాచార్యులు సవరత్నాలను గానం చేశారు.

షష్టి పూర్తి సన్మానసంఘం, శ్రీ రామకృష్ణ జాతక కథ అనే పేరుతో వారి జీవిత చరిత్రను ప్రచురించింది.

రాజమండ్రి స్త్రీల ట్రైనింగ్ కళాశాల

త్వరలో ముఖ్యమంత్రి విచారణ

కర్నూలు, మార్చి 14: "రాజమండ్రిలో మహిళలకు ఉపాధ్యాయ శిక్షణ కళాశాలను ఏర్పాటు చేసినప్పటినుంచి విద్యార్థినులను విద్యార్థుల ట్రేయినింగ్ కళాశాలల్లో చేర్చుకొనక పోవడంవల్ల పోలికలకు చాలా ఇబ్బందిగా ఉన్నది. అందువల్ల రాజమండ్రి మహిళల ట్రేయినింగ్ కళాశాలను తీసివెయ్యాలని లోగడ అనుకున్నాం. ఏమైనా యీ నెల 18 న రాజమండ్రి వెళ్లి అక్కడి ఉద్యోగులతో యీ వ్యవహారం సంప్రదిస్తాను. ఇకముందుకూడా ఆ కళాశాలను ఉంచే విషయం ఆలోచిస్తాను. అని విద్యాశాఖ పద్దుపై చర్చకు సమాధానం చెబుతూ ముఖ్యమంత్రి శ్రీగోపాలరెడ్డి అన్నారు.

మొదటి ఫారంలో చేరే విద్యార్థుల వయః పరిమితిని నిర్ణయించాలని ప్రభుత్వం రూపొందించిన విధానాన్ని ముఖ్యమంత్రి ఇట్లా సమర్థించారు: "విశ్వవిద్యాలయంలో చేరే విద్యార్థి పంచాసే విద్యార్థులకు వయస్సు నిర్ణయ విధానం మద్రాసు విశ్వవిద్యాలయంలో అమల్లో ఉన్నది. ఆంధ్రలో అటువంటి పద్ధతి లేకపోవడం ఇబ్బందిగా ఉన్నది. అంతేగాక విశ్వవిద్యాలయ మండలి సిఫార్సు ప్రకారం ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇప్పుడీపద్ధతి ననుసరిస్తున్నారు."

"ప్రత్యేక సందర్భాలలో మినహాయింపు సౌకర్యాలుంటవి. పిల్లల శ్రేయస్సు దృష్ట్యానే వయస్సు పరిమితి విధానమవసరం. ఇటువంటి పద్ధతివల్ల ప్రధానోపాధ్యాయులపై వచ్చే ఒత్తిడి కూడా తగ్గుతుంది."

"ప్రైవేట్‌గా చదువుకొని పాఠశాలల్లో చేరడానికి వచ్చే విద్యార్థుల సందర్భంలో రూపొందించిన నిబంధనలు కూడా అవసరం. బాలబాలికలు పాఠశాలల్లో చేరి క్రమ శిక్షణ అలవరచుకొనడమవసరం. హయర్ ఎలిమెంటరీ పాఠశాలల్లోని విద్యార్థులకు, మాధ్యమిక పాఠశాలల్లోని విద్యార్థులకు ఈ నిబంధనలు వర్తించవు"

మూడవ ఫారం వరకు ఉచిత విద్యాబోధన సౌకర్యం ఏర్పాటుచేసే విషయమై ముఖ్యమంత్రి ఇట్లా చెప్పారు: "పురపాలక సంఘాలు గేటుపన్ను అంటే దాదాపు రు 7 లక్షలు వదులుకోడానికి సిద్ధపడాలి. అంతేకాక విద్యాసంబంధమైన పన్ను రూపాన వచ్చే సొమ్ములో నూటికి రు 10 మాత్రమే తీసుకొనడానికి పురపాలక సంఘాలు సిద్ధపడాలి. ఆ విధంగా ప్రభుత్వానికి మరో రు 4 లక్షలు వస్తవి. వీటికి పురపాలక సంఘాలు అంగీకరించగానే మూడవ ఫారం వరకు అందరికీ ఉచిత విద్యాబోధన సౌకర్యం ఏర్పాటు చేయిస్తాం."

పుస్తక ప్రచురణ సంస్థల యజమానుల మోటారుకార్లలో తిరుగుతూ ఆ సంస్థ పుస్తకాల తరఫున మంత్రి ప్రచారం చేసే పద్ధతికి స్వస్తి కలుగుతుందా అని శ్రీ ఎమ్. వంకట్రావు ప్రశ్నించగా "అట్లా చేస్తామని కాని చెయ్యనని కాని చెప్పలేను" అని ముఖ్యమంత్రి జవాబు చెప్పారు.

మనిలా కూటంలోకి రమ్మని అడగలేదు

ఇండోనీషియాలో శ్రీ డలెస్ ప్రకటన

జకార్తా, మార్చి 13: అయిష్టంగా ఏకేశం మనిలాకూటంలో చేరడం అమెరికా అభిమతంకాదని అమెరికా విదేశాంగమంత్రి శ్రీ డలెస్ పత్రికా సమావేశంలో చెప్పారు.

ఇండోనీషియాను మనిలాకూటంలో చేరాలని అడగడానికి తాము రాలేదన్నారు.

ఒక ప్రశ్నకు జవాబిస్తూ, సైనిక కూటాల్లో చేరడాన్నిబట్టి అమెరికా ఆర్థికసహాయం చేస్తోందనడం నిజం కాదన్నారు.

దక్షిణభారత చిత్రకారుల సంఘం

మదరాసు, మార్చి 13: దక్షిణభారత చిత్రకారుల సంఘం మార్చి 11 న తన క్రింది కార్యనిర్వాహకవర్గాన్ని ఎన్నుకున్నారు.

అధ్యక్షుడు:- వ్యవసాయ పరిశ్రమల శాఖలమంత్రి శ్రీ యం. భక్తవత్సలం. ఉపాధ్యక్షులు ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం, శ్రీ యస్. యస్. చామకూర్, డా॥ ఏ. అయ్యప్పన్. శ్రీమతి ఆర్. కమలాబాయి.

గౌరవ కార్యదర్శి శ్రీ కే. జాగేశ్వరరావు, సహాయ కార్యదర్శి శ్రీ యస్. కే. విజాయకం (అఖిలభారత చేనేత సంఘ డిప్యూటీ డైరక్టరు), కోశాధికారి శ్రీ యల్. కృష్ణదాస్ లాలా కార్యవర్గ సభ్యులు. శ్రీయుతులు వి. యస్. సేన్, డబ్ల్యూ. ఉల్ఫ్, డి. కన్నయ్య నాయుడు, కే. సుబ్రహ్మణ్యం, పి. ఆర్. రాజు, పి. మల్లికార్జునరావు, ఏ. పి. సంతానరాజ్, టి. యన్. శ్రీనివాసన్. శ్రీమతి జి. కౌసల్య, శ్రీమతి పరోజిని, శ్రీమతి రాజమ్మాల్ అనంతరామన్.

ధరల వృద్ధి

శాసనసభలో ప్రస్తావన

కర్నూలు, మార్చి 13: శాసనసభలో నేడు శ్రీ ప్రగడ కోటయ్య శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రతిపాదించిన వాయిదా తీర్మానాలను సభాపతి నిరాకరించారు.

ఆహారధాన్యాల ధరలు చెరగడాన్ని నిరోధించేందుకు చర్యలు తీసుకోవాలని శ్రీ కోటయ్య కోరారు. ముఖ్యమంత్రి సమాధానమిస్తూ నిన్నటివరకు ధరలు విపరీతంగా పడిపోయి వున్నవనీ, ధరల స్థిరీకరణకు చర్యలు తీసుకోవాలని కోరారనీ, యిప్పుడు వాదన మారినట్లున్నదనీ చెప్పారు. అయినా పరిస్థితిని సమీక్షించి కొనుగోలుబార్లు యిబ్బందులు తీర్చడానికి శ్రద్ధ వహిస్తామని అన్నారు.

బడ్జెట్‌లో యీ పద్దు చర్చకు వచ్చినపుడు ప్రస్తావించవచ్చునంటూ ప్రతిపాదనను సభాపతి తిరస్కరించారు. రాయదుర్గం కాలూకా ముద్దేశ్వరయాత్రలో కలరా వ్యాప్తి, మరణాల, విషయమై చర్చించాలని శ్రీ గోపాలకృష్ణయ్య ఒక వాయిదా తీర్మానం ప్రతిపాదించారు. దానిని కూడా సభాపతి నిరాకరించారు.

వ్యక్తిగతాదాయానికి పరిమితి

ప్రధానమంత్రి జీతమేనని లోక్‌సభలో సూచన

న్యూఢిల్లీ, మార్చి 13: ప్రధాన మంత్రి తీసుకునే జీతాన్నే దేశంలో వ్యక్తిగతాదాయానికి పరిమితిగా నిర్ణయించాలని లోక్‌సభలో ఉత్తర్ ప్రదేశ్ సభ్యుడు శ్రీ ద్వివేది సూచించారు.

ప్రధానమంత్రి నెలజీతం రూ 2250 దానికిపైగా వచ్చే ఆదాయంఅంతా ప్రభుత్వ ఋణపత్రాలు కొనాలని ఆయన సూచించారు.

తూర్పు బెంగాల్ కాందిశీకుల ఉపవాసదీక్ష

న్యూఢిల్లీ, మార్చి 14: త్రిపురాలో వున్న తూర్పుబెంగాలు కాందిశీకులు వందమంది మార్చి 2 నుంచీ ఉపవాసదీక్ష సాగిస్తున్నారన్న వార్తమీద వివరాలను భారతప్రభుత్వం త్రిపురాప్రభుత్వాన్ని కోరినట్లు పునరావాసమంత్రి శ్రీ మెహర్‌చంద్ ఖన్నా లోక్‌సభలో వెల్లడించారు. తూర్పుబెంగాలు కాందిశీకుల సహాయానికీ, పునరావాసానికీ అన్ని చర్యలు తీసుకుంటామని ఆయన వివరించారు. కాందిశీకుల రాక ఎక్కువయిపోతున్నందువల్ల సమస్య క్లిష్టతరమయిపోతున్నదని శ్రీ ఖన్నా అన్నారు.

ప్రధాని నెహ్రూ జర్మనీ ప్రయాణం

బాన్, మార్చి 13: భారతప్రధాని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ జులైలో యిక్కడికివచ్చినప్పుడు పశ్చిమ జర్మనీ బుండెస్టాగ్ (పార్లమెంటు దిగువ సభ)లో ఉపన్యసిస్తారు.

యీ సభలో ఉపన్యసించిన విదేశ ప్రముఖుల్లో శ్రీ నెహ్రూ మొదటివారౌతారు.

వీరు పశ్చిమ జర్మనీలో జులై 7 నుంచి 9 వరకు మూడురోజులుంటారు.

నకలు రాజు

ఒక పనికిమాలిన కోతి నకలు రాజుగా నిర్ణయించి బడుల వక్క విరసించింది. కనుక అతనివి వక్క పళ్లు ఎరగా వుంచబడిన బోను వద్దకు గొనిపోయి ఆ పళ్లను తినమన్నది. ఆ కోతి పళ్లను తిన యత్నించినందున ఆ బోనులో చిక్కింది. సంతోషమైన చిరునవ్వుతో వక్క యిలా అన్నది, "రాజుయొక్క గుణములు లేకుండా నీవు రాజు స్థానమందుండజాలవు."

నకలుతనేకముండ వచ్చును గాని సహజంగా వెంట్రుకలను నలవు చేయు గుణమును గలిగియున్న లోమకు అవి యెన్నటికిన్ని సాటి కానేరవు.

లోమ

ప్రచండ మందంకలా ప్రశంసింపబడ్డ, వెంట్రుకలను సహజంగా నలవు చేయునట్టిది.

కోర్ ఏజెంట్లు: కంటర్‌వాల, అహమదాబాద్ 9, ఏజెంట్లు కావలెను, కొరకు కలదు.

రాజా సులోచన సౌందర్యసూచనలు:

"మీ చర్మమును మృదువుగాను మరియు మనోహరముగాను వుంచుకొనుటకు..."

"లక్స్ టాయిలెట్ సబ్బు యొక్క మీగడవంటి సురగతో బాగా దుద్దుడు— అది ఎంతో పరిమళమైనది."

తదుపరి కడిగివేసి తుడుచుకొనుడు — మీరు ఎంతో హాయిగా నుందురు.

"శరీరమంతటి సౌందర్యము కొరకు పెద్దసైజు సబ్బును వుపయోగించుడు — నేను చేయుచున్నట్లు."

భారతదేశంలో తయారుచేయబడినది LTS. 476-X52 Ta

కాశ్మీర్ శాలువ రు. 2/8-96" × 56" సైజు ధర రు. 2/8- పోస్టేజీ రు. 1-2-0 వరకు పరిమితం నేడే వ్రాయండి.

GENERAL SUPPLY CO, P. B. 1360, (A. P. M.) Delhi.

కాశాదార్లు తమ అడ్రెస్ ఇంగ్లీషులో వ్రాయాలి.

గంటల పంచాంగం

శ్రీ మన్మథ సం॥ ఫాల్గున శు॥ చతుర్థి 1956- సం॥ మార్చి 16 శుక్రవారం
శు॥ చతుర్థి 16-30 ధ ర రా 8-8 వర్జ్యం 16-2 ల 14-36 మ.
శు॥ పంచమి మార్చి 17 శనివారం
శు॥ పంచమి 15 9 కృత్తిక రా 2-21 వర్జ్యం 14-44 ల 16-17 మ.

ఆంధ్రపత్రిక

ఇట్టి చేయని యెడరించిన
పరమపద యాత్రియను తన మనంబున కగు దా
పొడుంబక పదిపేయుటకు
పరాయణము పరమదర్శనములెల్లన్
(మహాభారతము)

శ్రీ మన్మథ సం॥ ఫాల్గున శు॥ చతుర్థి
శుక్రవారం

సైప్రస్ సమస్య

"మనం ఎవరిని హంతకులుగాను, ద్రోహులుగాను, దోపిడి దారులుగాను చిత్రిస్తున్నామో వారినే వారి దేశీయులు దేశభక్తులుగా ఆరాధిస్తున్నారు." సైప్రస్‌లో బ్రిటిష్ విధానాన్ని విమర్శిస్తూ కార్మికపక్ష నాయకుడు బెవాన్ వెల్లడించిన ఈ విషయాలు ఒక్క సైప్రస్ విషయంలోనే గాక, స్వాతంత్ర్య పోరాటం సాగిస్తున్న అన్ని వలసల విషయంలోనూ యథార్థమని చరిత్ర ఋజువు చేయుచున్నది. సైప్రస్‌పై సర్వాధికారం వహించే హక్కు బ్రిటన్‌కు లేదు. మూడు దశాబ్దాల క్రితం కుదుర్చుకున్న లాసేన్ ఒడంబడిక సైప్రస్ ప్రజల స్వాతంత్ర్యాన్ని శాశ్వతంగా గౌరవించలేదు. లోకమాన్యుడు ప్రవచించినట్లు స్వరాజ్యం ప్రతి జాతి జన్మహక్కు. గ్రీసు నమ్మకం బ్రిటన్, టర్కీలు సైప్రస్ భవిష్యత్తుపై కుదుర్చుకున్న ఒడంబడిక సైప్రస్ ప్రజలను ఏ విధంగానూ బంధించలేదు. సంపూర్ణ స్వాతంత్ర్యం కోరే హక్కు, ఆ కోరిక సిద్ధించే వరకూ పోరాడే హక్కు సైప్రస్ ప్రజలకు వున్నది. ఆహక్కును గుర్తించి, సైప్రస్ ప్రజల పరాధీనతకు స్వస్తి చెప్పవలసిన బాధ్యత బ్రిటన్‌ది.

సైప్రస్ జనాభాలో మూడింట ఒకవంతైన గ్రీకులు. ఇరవై మంది టర్కీ జాతివారు. బ్రిటన్ ఈ అల్పసంఖ్యాకుల మద్దతుతో, టర్కీని తృప్తిపరచడానికి సైప్రస్‌లోని గ్రీకుల స్వాతంత్ర్య పోరాటాన్ని సైనిక చర్యల ద్వారా అణచివేస్తున్నది. ఈ దమన నీతి నిరర్థకమేగాక ప్రమాదకరమనికూడా ఇటీవలి చరిత్ర స్పష్టం చేస్తున్నది. బ్రిటిష్ ప్రధానమంత్రిమాత్రం ఈ యథార్థాన్ని, ఈ వాస్తవిక పరిస్థితిని గుర్తింప నిరాకరించుచున్నారు. సైప్రస్ సమస్యపై కామన్సుసభలో జరిగిన చర్చకు సమాధానమిస్తూ బ్రిటిష్ ప్రధానమంత్రి చేసిన ఉద్రేక పూరిత ప్రసంగం బ్రిటిష్ ప్రభుత్వ దృష్టిదోషాన్ని వెల్లడించడమేగాక సైప్రస్ సమస్యా పరిష్కారాన్ని మరింత క్లిష్టం చేసింది.

క్రిందటి సంవత్సరం ఆగస్టు-సెప్టెంబరులో సైప్రస్ సమస్య పరిష్కారాన్ని శాసనశాలలో పరిశీలించడానికి బ్రిటన్, గ్రీస్, టర్కీ ప్రతినిధుల సమావేశం జరిగింది. టర్కీ-ప్రతినిధి, బ్రిటిష్ ప్రతినిధి ఒకేవిధానాన్ని అవలంబించారు. ఏ కారణంవల్లగాని బ్రిటన్ సైప్రస్‌నుంచి వైదొలగకపోతే తీర్మానించుకుంటే, సైప్రస్ తిరిగి టర్కీకి సంక్రమించాలని టర్కీ విదేశాంగ మంత్రి వాదించారు. మాధ్యధరా ప్రాంతంలో శాంతిసంరక్షణకు, టర్కీ రక్షణకు బ్రిటన్ సైప్రస్ నుంచి వైదొలగరాదని టర్కీ విదేశాంగ మంత్రి బ్రిటన్‌ను ప్రార్థించారు. బ్రిటన్ ప్రధాన మంత్రి కామన్సుసభలో చేసిన దీర్ఘప్రసంగం టర్కీ విధానాన్నే బలపరిచింది. ఉత్తర అట్లాంటిక్ రక్షణ మండలి, బాగ్దాద్ ఒడంబడిక, త్రైపక్ష ప్రకటనలవల్ల బ్రిటన్‌పై కొన్ని బాధ్యతలు పడినవనీ, ఆ బాధ్యతలను నిర్వర్తించడానికి, ఇజ్రాయిల్-అరబ్ రాజ్యాల మధ్య శాంతిని కాపాడ్డానికి సైప్రస్ ప్రజలను 'బానిసత్వం'లో వుంచకతప్పదని శ్రీ ఈడెన్ వాదించారు. ఇది సామ్రాజ్య తత్వంకాదని సమర్థించారు!

సైప్రస్ భవిష్యత్తు నిర్ధారణలో ప్రజల అభిమతాన్ని తెలుసుకోవలసి వుంటుందని బ్రిటన్ ఇప్పటికీ అంగీకరించడం లేదు. కాగా ప్రజాభిప్రాయాను సారంగా సైప్రస్ భవిష్యత్తు నిర్ధారణ కావాలని ఆందోళన చేసిన వారందర్నీ నిర్బంధించడం, దేశంనుంచి బహిష్కరించడం జరుగుతున్నది. శాంతికి భంగం కలిగించే ఈ పరిస్థితులను సర్దుబాటు చేయడానికి ఐక్యరాజ్య సమితి జోక్యం కల్గించుకొనక తప్పదు. భారత ప్రభుత్వం సూచించినట్లు బ్రిటన్ సైప్రస్ ప్రజలకు ముందు పూర్తిగా స్వపరిపాలనాధికారాన్ని స్వాతంత్ర్యాన్ని ఇచ్చివేయడం అందరికీ శ్రేయస్కరం. సైప్రస్‌కు స్వాతంత్ర్యం ఇచ్చిన తరువాత సైనిక స్థావరాల విషయంలో ప్రత్యేక ఒడంబడికలు చేసుకోవచ్చునని గ్రీస్‌రాజు సూచించారు. ఇంతవరకు బ్రిటన్ ఆ ప్రతిపాదనను తిరస్కరించింది. తిరస్కరించడమే గాక గ్రీస్‌కు అధిక్షేపణ కూడా తెలిపింది. గ్రీస్‌రాజు సూచించిన మార్గం కంటే బ్రిటన్‌కు ఆచరణ యోగ్యము, సాధ్యము అయిన మరొక మార్గం లేదు. సైప్రస్‌లో నిర్బంధ విధానాన్ని విరమించి వెంటనే 1955 సంస్కరణలను ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా సవరించి అమలు జరపడం ద్వారానే బ్రిటన్ ఈ క్లిష్ట పరిస్థితులనుంచి బయటపడగలదు.

నెహ్రూ-జైప్రకాశ్ సంప్రదింపులు

న్యూఢిల్లీ, మార్చి 14: రాష్ట్రాల పునర్విభజన సమస్యపై ప్రధాని శ్రీ నెహ్రూతో సమాలోచనలను శ్రీ జయప్రకాశ్ నేడు ముగించారు. ఈ సంప్రదింపులు రెండు రోజులు జరిగినవి. నేడు జరిగిన సంప్రదింపులలో కేంద్ర మంత్రి పండితపంత్ కూడ పాల్గొన్నారు.

సమాలోచన సంతృప్తి కలిగించిందా అన్న ప్రశ్నకు అవునని చెప్పటం మినహా శ్రీ జైప్రకాశ్ వివరాలకు సమాధానం చెప్పలేదు.

బొంబాయి నగరం విషయంలో కలిగిన అసంతృప్తే ఆయన మౌనానికి కారణమనిభావిస్తున్నారు. బొంబాయి నగరాన్ని మహారాష్ట్రంలో ఏదో విధంగా చేర్చాలని ఆయన కోరారు.

ఆయన రాష్ట్రాల బిల్‌నాన్ని కూడా ప్రతిఘటించారు. బిల్‌పం కొలవలసిందని శ్రీంద్రం ఏ విధంగాను ఒత్తిడి చేయలేదని ప్రధాని ప్రభృతులు చెప్పారు. రాష్ట్ర పునర్విభజన బిల్లును గురించి పండిత పంత్ తెలియజేశారు.

శ్రీ జైప్రకాశ్‌తో మాటలు గా, ఆచార్య కృపాలానీ హితుడయిన శ్రీ దాదా ధర్మాధికారి కూడా ఇందులో పాల్గొన్నారు.

ప్రజాసోషలిస్టు కేంద్ర కార్యవర్గం ఈ వేళ రాష్ట్ర పునర్విభజన సమస్యపై జరపవలసిన చర్చను రేపటికి వాయిదా వేసింది. రేపటి చర్చకు శ్రీ జైప్రకాశ్ హాజరుకాగలరని తెలుస్తున్నది.

బంజర్ల పంపిణీకి ప్రత్యేక సమావేశం

శ్రీ చంద్రమౌళి సంకల్పం

కర్నూలు, మార్చి 14: బంజర్ల పంపిణీ వ్యవహారంతో సంబంధంవున్న ప్రముఖ వ్యక్తుల సమావేశం మొదటదాన్ని శాసనసభ ప్రస్తుత సమావేశం పూర్తిఅయ్యేలోగా ఏర్పాటుచేయాలని రెవెన్యూమంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి సంకల్పించారని తెలిసింది. ముఖ్యంగా రాంపేరు భూముల సమస్యను సమావేశంలో చర్చించుతారు.

భూసంస్కరణలు

త్వరలో చేస్తామని మంత్రి ప్రసంగం

కర్నూలు, మార్చి 14: "భూసంస్కరణల సంఘ నిఘార్సులను ప్రభుత్వం పరిశీలిస్తోంది. నిర్ణయాలు తీసుకోగానే భూసంస్కరణల శాసనాలు రూపొందిస్తాం" అని రెవిన్యూ మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి శాసనసభలో భూమిశిస్తుకింద రు. 72 లక్షల 99 వేల 800 పద్దును ప్రతిపాదిస్తూ వెల్లడించారు.

ప్రభుత్వ స్వాధీనమైన జమీందారీ భూముల సర్వే, సెటిల్మెంటు కార్యకలాపాలను త్వరగా పూర్తిచేయడానికి అదనపు సర్వే పార్టీలను నియమించే పుద్దేశం కలదని 1958-59 నాటికి సర్వే పని 1961-62 నాటికి సెటిల్మెంటు పని, పూర్తి కాగలదనిభావిస్తున్నామని తెలియజేశారు.

సభ ఆమోదం

భూమిశిస్తుపద్దు క్రింద రు 7299809 జమీందార్లకు నష్టపరిహారం క్రింద రు 2040,000 సభ నేడు ఆమోదించింది. మొదటిదానికి 11 కోతి తీర్మానాలు రెండవ దానికి రెండు కోతి తీర్మానాలు విగిపోయాయి. సభకు శ్రీ కొక్కెం లక్ష్మీనరసింహం దొర అధ్యక్షతవహించారు.

పద్దును ప్రతిపాదిస్తూ భూమిశిస్తు విధానం, బంజర్ల పంపకం విధానం గురించి వివరించారు. ఇంకా యిలా అన్నారు. "ఈ పద్దు క్రింద ఖర్చు నిర్వహణ, సర్వే, సెటిల్మెంటు, రికార్డులు పనులు, నష్టపరిహారాలు, జమీందారీ రద్దు నిధికి, వదిలే బిడు తిరగబడుల ఖర్చులు వస్తాయి. ఈ అంశాలలో ఒక్కొక్కదాని అవసరాలను గురించి చెప్పేముందు రాష్ట్రంలోని భూమిశిస్తు విధానంలోని ముఖ్య సమస్యలను యీ పద్దుకు సంబంధించి యిటీవల పంపిన్నారాలలో ప్రభుత్వం నిర్వహించిన ముఖ్యమైన యితర కార్యక్రమాలను సంగ్రహంగా చెప్పడం అవసరం. పండినపంటలో ప్రభుత్వ భాగపు విలువను డబ్బు రూపంలో భూమి పన్ను చూపిస్తుంది. ప్రతి 30 ఏళ్లకు ఒకసారి ప్రభుత్వభాగపు విలువ పునః పరిశీలన జరుగుతుంది. భూ సంస్కరణలపై నిర్ణయాలు తీసుకునే వరకు యీ పునః పరిశీలన కార్యక్రమం జరుగుతున్నది."

బడ్జెట్ లోటు

"బడ్జెట్ లోటును కొంతవరకు పూర్తి చేయడానికి రెండవ పంచవర్ష ప్రణాళిక క్రింద అభివృద్ధి కార్యక్రమాలకు కేటాయించిన అదనపు ఖర్చు నిమిత్తం అదనంగా ఆదాయం రాబట్టే నిమిత్తం కూడా అభివృద్ధి పన్నులూ సామాన్యులమీద పూర్తి మదింపులు భూమి శిస్తుమీద సర్ఛార్జీ వసూలు చేయడానికి యిటీవల కొన్నవిధాయక చర్యలు తీసుకోవడం జరిగింది. క్రొత్త పన్నుల వసూళ్లివలన యించుమించు రు. 87 లక్షల అదనపు రాబడి రాగలదని భావిస్తున్నాం."

సర్వే సెటిల్మెంటు, భూమి రికార్డులుగురించి చెపుతూ ప్రభుత్వ దర్యలవల జమీందారీల రద్దుచట్టం క్రింద స్వాధీనం చేసుకున్న అన్నిభూములలో సర్వే కార్యక్రమం 1958-59 నాటికి సెటిల్మెంటు కార్యక్రమం పూర్తికాగలదని ఆశిస్తున్నామన్నారు. 17991 చ. మైళ్ల జమీభూములలో సర్వేపనులు పూర్తికాగలవన్నారు.

"స్వరాష్ట్రం ఏర్పడినప్పిమ్మట పాతకాలపు ప్రభుత్వ భూములను యిచ్చే విషయం పరిశీలనజరిగి క్రొత్తవిధానం రూపొందించటం జరిగింది. దానిలో ముఖ్య విషయాలయిని:

భూములులేని పేదవారందరు మాదిగీతపనివారితోసహా స్వంతంగా వ్యవసాయం చేసుకునేటట్లు అయితే ప్రభుత్వ భూమిని రెండున్నర ఎకరాల మాగాణిగాని 5 ఎకరాల మెట్టగాని పొందవచ్చు. ఒక రైతు భూమిలేని పేదకాకపోయినా అతని భూములను అంటి వుంటే ఆధారాములు ఫలసాయం కొలిచ్చింగా అనుభవించడానికి అవసరమైన భూఖండాలు మాగాణి అయితే 1 ఎకరానికి మెట్టఅయితే 2 ఎకరాలకు మించనివిధంగా జాబితాలో ఆ రైతుకు బజారుధర తీసుకుని యివ్వవచ్చును. క్రొత్తపన్నుల వసూళ్లివలన యించుమించు రు. 87 లక్షల అదనపు రాబడి రాగలదని భావిస్తున్నాం."

సర్వే సెటిల్మెంటు, భూమి రికార్డులగురించి చెపుతూ ప్రభుత్వ దర్యలవల జమీందారీల రద్దుచట్టం క్రింద స్వాధీనం చేసుకున్న అన్నిభూములలో సర్వే కార్యక్రమం 1958-59 నాటికి సెటిల్మెంటు కార్యక్రమం పూర్తికాగలదని ఆశిస్తున్నామన్నారు. 17991 చ. మైళ్ల జమీభూములలో సర్వేపనులు పూర్తికాగలవన్నారు.

"ప్రభుత్వం భూ స్వాములు, ధనిక వర్గాల, పక్షం వహిస్తోందన్న విమర్శలను ఖండిస్తున్నాను. బంజర్లను ఆక్రమించుకోమని పేదలను కమ్యూనిస్టులు రెచ్చగొట్టి అశాంతిని లేపుతున్నారు. మరో వైపు శాసనసభలో హామీలు ఇచ్చిన సభ్యులు పెంటనే తరిమివేయాలంటున్నారు. ఈవిధంగా పేదల మధ్య తగవులు లేపుతున్నారు.

వ్యక్తిగత విమర్శలు మర్యాదకాదు

"మంత్రులపై వ్యక్తిగతంగా విమర్శలకు దిగుతున్నారు. ఇది సభా ప్రతిష్ఠకు తగినదికాదు. ప్రభుత్వానికి ఒక విధానం వున్నది. దానిని అనుసరిస్తుంది కావలసినే దానిని చర్చించి తీర్చించుకోండి."

నీటివనరుల మరమ్మతు

"చిన్న చిన్న నీటివనరుల మరమ్మతుకు ప్రభుత్వం పూనుకోవడం లేదని విమర్శిస్తున్నారు. కాని శ్రీకాకుళం జిల్లాలో 1953-54 లో రూ 1 లక్ష 2 వే లు. 54-55 లో రూ 1 లక్ష 18 వే లు. 55-56 లో రూ 5 లక్షల 74 వే లు మంజూరు చేశాం. ఇలాగే విశాఖజిల్లాకు రు 42 లక్షలు, 6 లక్షలు, 5 లక్షలు మంజూరు చేశాం. ఇలాగే తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, గుంటూరు, చిత్తూరు, జిల్లాలకు మంజూరు చేయడం జరిగింది."

"జమీందారీ భూములలో కొన్ని చిక్కులున్న మాట నిజమే. అక్కడ పెద్ద తూర్పులు జరిగాయి. చిక్కులను తొలగించేందుకు ప్రయత్నాలు జరగాలి. తొందరపడితే మరికొన్ని చిక్కులు కలగవచ్చు.

జంజర పంపిణీలో వున్న చిక్కులను కూడా పరిష్కరించవలసి వున్నది."

రివిన్యూశాఖ పద్దుపై చర్చ వివరాలు

కర్నూలు, మార్చి 14: రెవిన్యూ శాఖ ఉద్యోగులలో సగంమందిని తగ్గించి, చిన్న ఉద్యోగుల జీతాలను నూటికి 25 ఎక్కువ చేసి, పరిపాలనా నిర్వహణ వ్యవహారంలో ప్రస్తుతపు చిక్కు పద్ధతులను తొలగించి ఉద్యోగులకు ప్రజలకు మధ్య సహకారం పెంపొందించమని భూమిశిస్తు పద్దుపై జరిగిన చర్చలో శ్రీ ఎస్. రాజేశ్వరరావు లాంటి శాసనసభలో సూచించారు. ప్రతి జిల్లాకు, ప్రతి తాలూకాకు, ప్రతి గ్రామానికి వినియోగపడే చిన్న నీటివనర్లకు ఇంకా ఎక్కువ ప్రాముఖ్యత యివ్వమని శ్రీ పి. తిమ్మారెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. చర్చకు రెవిన్యూ మంత్రి జవాబుచెప్పిన తరువాత రెవిన్యూ పద్దును, జమీందార్లకు రు 20,40,000 పరిహారంగా యిచ్చే పద్దును శాసనసభ ఆమోదించారు.

భూమిశిస్తు పద్దుకు శ్రీయుతులు వావిలాల గోపాలకృష్ణయ్య, పి. వెంకటేశ్వర్లు, ఎస్. వారిరెడ్డి, బి. శంకరయ్య, ఎస్. వేమయ్య, బి. రత్నసభాపతి చెట్టిగారలు తెచ్చిన కోతి తీర్మానాలపై చర్చ జరిగింది, వీగిపోయినవి.

జమీందార్ల పరిహారం పద్దుకు శ్రీ పి. వెంకటేశ్వర్లు తెచ్చిన కోతి తీర్మానంకూడా వీగిపోయింది. ఆ తరువాత రెండు పద్దులను సభ ఆమోదించారు.

రైతుల అవసరాలు గమనించండి

భూమిశిస్తును క్రమబద్ధం చేసేముందు రైతుల అవసరాలను గమనించడం అవసరమని చర్చను ప్రారంభించుతూ శ్రీ బి. రత్నసభాపతి చెట్టి అన్నారు. ధరలనుబట్టి సిస్తును నిర్ణయించరాదు. భూమి సంస్కరణల తీరుకూడ చెప్పే సందర్భంలో ఈ విషయం పరిశీలించాలి. టూటుకాలవలు, దొరువుల కింద భూములకు నీటితీరువ వసూలు చేయవద్దనికూడా విజ్ఞప్తి చేశారు.

ఆ తరువాత శ్రీ పి. తిమ్మారెడ్డి మాట్లాడుతూ ఇట్లా చెప్పారు. "మంత్రి ఏదో చెప్పారని అది తనకు ముందుగా యివ్వలేదనీ శ్రీ రత్నసభాపతి అన్నారు.

ఉపన్యాసంలో మంత్రి ఏమీ చెప్పలేదు. ఇవ్వలేదని కించపడినవసరం లేదు. ప్రతిపక్షంలో అసలు కారం తగ్గిపోయింది."

శ్రీ రత్నసభాపతి: మీరు ఇటువైపు వస్తే కారం ఎక్కువవుతుందేమో!

శ్రీ తిమ్మారెడ్డి: నిజమే. రాబడానికి మాకు చాలా చిక్కులున్నవి. వెనకటికి ఒకడిపళ్ళెం మొరుడిమీద తిరగబడిందట. ఏమి చెయ్యాలికి? ఆమెను కొట్టాలి, తిట్టాలి. కొడవామంటే గర్భిణి. తిడవామంటే అక్కమాకు రయిందట. మా పరిస్థితి కూడా అట్లాగే ఉన్నది."

"టూటుకాలవలు, చోనలు, బావులు మొదలైన వాటి విషయంలో ప్రభుత్వం తప్పచేసింది. అడిగితే ఇతర జిల్లాలలో రద్దుచేస్తామన్నారు. ప్రభుత్వానికి ఒక నీతి ఉండాలి. తప్పు అని తెలుసుకుంటే అన్ని జిల్లాలలోను రద్దు చెయ్యాలి. అడిగితే రద్దు చేస్తాను నేడి అవినీతి పద్ధతి. కనుక టూటుబావులు, చోనలు మొదలైన వాటికింద నీటితీరువ వసూలు తక్షణం ఆపు చెయ్యాలి. ప్రభుత్వ స్థలాలలో బావులు తవ్వి సాగు చేసుకుంటున్న భూములనుంచి నీటి తీరువ వసూలు చెయ్యరాదు. ప్రతి జిల్లాకు, ప్రతితాలూకాకు, ప్రతిగ్రామానికి చిన్ననీటివనర్ల విషయం ప్రభుత్వం శ్రద్ధవహించాలి. ఈ వసూలు అవసరమైన, ప్రాంతాలలో మంత్రులకు కావలసినవారు లేకపోవడంవల్ల వసూలు జరగడం లేదనే అభిప్రాయం ప్రజలలో ఉన్నది."

"తగినంత నీరు విడవకుండా దొరకని ప్రాంతాలలో ప్రభుత్వం నీటిసప్లయి సౌకర్యం ఏర్పాటుచెయ్యాలి. ఇతర జాబితాలలో ఇట్లాఏర్పాటుచెస్తున్నారు. మాచి అయినా సేర్చుకోవాలి. కూపష్ట మందూకంగా ఉండరాదు."

"జంజర్ల పంపిణీ వ్యవహారం చాలా అంతస్థీకరంగాఉన్నది. తీర్థపేదవాలయాల సముద్ధరణకు మాత్రమే శ్రద్ధతో కొంతైనా మంత్రి ఈ విషయంలో చూపించాలి. పోరంపోకుల పునర్వర్గీకరణ జరగాలి. లంకలకు పూర్తి పిస్తు వసూలు చేయడం అన్యాయం. అవసరమైతే బాపుకః కొంత వసూలు

"శిస్తు తగ్గింపు చట్టం ప్రకారం రైతులవద్ద వసూలు చేసే సిస్తు మొత్తం సెటిల్మెంట్ అయిన తరువాత నిర్ణయించే శిస్తుకంటే ఎక్కువగా ఉంటే రైతులవద్ద అదనంగా వసూలు చేసిన మొత్తం వారికి వాపసు ఇప్పించాలి. అవసరమైతే చట్టాన్ని సవరించి భూములు కోల్పోయిన చిన్న చిన్న జమీందార్లకు నష్టపరిహారం ముందు ఇవ్వాలి."

శాంతిహరణ వేణు!

భూమి సంస్కరణల విషయంలో శాంతిహరణం చేయడం మంచిది కాదని శ్రీ జి. రామచంద్రా రెడ్డి హెచ్చరించారు. ఇంకా ఇట్లా అన్నారు. "భూములు పంచి శ్రీ వ్యవహారంలో అన్యాయాలు జరుగుతున్నవి. ప్రొఫెసర్ క్రింద భూములని చెప్పి రాయలసీమ జిల్లాలంటే చెనుకపడిన జిల్లాల్లో అభివృద్ధి పన్నులు వసూలుచేయడం న్యాయం కాదు."

ఆక్షేపణలేని జంజరు భూములను వెంటనే హరిజనులకు ఇవ్వాలని, గ్రామోద్యోగుల జీతాలను ఎక్కువ చెయ్యమని శ్రీ టి. సుబ్బారావు విజ్ఞప్తి చేశారు.

వ్యవసాయ కూలీలను తగించి వాయిదా పద్ధతిలో వసూలు చేయించమని శ్రీ ఎస్. మునిస్వామి కోరారు.

జమీందార్లకు పరిహారం

ఆ తరువాత జమీందార్లకు రు 20 లక్షల 40 వేలు పరిహారంగా ఇచ్చే పద్దును రెవిన్యూ మంత్రి సభలో ప్రతిపాదించారు.

ఆటుతరువాత రెండు పద్దులను కలిపి సభ చర్చ కొనసాగించారు.

బంజర్ల పంపిణీ వ్యవహారంలో ప్రభుత్వ విధానాన్ని శ్రీ టి. ఆదినారాయణ విమర్శించి లభించిన బంజర్లను స్వాధీనం చేసుకోకపోతే భూములు లేని పేదవారి సహాయానికి తగిన విధాన్లు చేయమని అభ్యర్థించారు. చిన్న నీటి వనరుల తగినంత డబ్బు కేటాయించవలసిందిగా విశాఖం వెల్లడించారు.

అంతలో ఉపముఖ్యమంత్రి కలిగించుకుని రెవిన్యూ పద్దుపై చిన్ననీటి వనర్లకు సహకారం కొరకు సంఘాన్ని నియమించాలి. ప్రజా సంబంధాలు, ప్రభావానికి ప్రత్యేకశాఖను ఏర్పాటు చెయ్యాలి."

స్పష్టమైన విధానం లేదు

బంజర్ల పంపిణీ వ్యవహారంలో ప్రభుత్వానికి ఖచ్చితమైన విధానం ఉన్నదా అని శ్రీ ఎస్. రాజేశ్వరరావు ఇట్లా విమర్శించారు. "కాలాకాలంగా సాగుచేసుకొంటున్న భూములనుంచి కౌలుదార్లను తొలగించడమే నేడు ప్రభుత్వ విధానంలోని విశేషం. ఆక్రమణల విషయం పెంటనే దర్యాప్తు జరిపించడం అత్యవసరం. ఉద్యోగుల లైఖరిలో మార్పు తీసుకురావడానికి వీలుగా మంత్రులు పర్యటనల్లో అయా జిల్లాలోని రెవెన్యూ ఉద్యోగుల సహకారాల్లో ప్రసంగించాలి. కొన్ని సందర్భాల్లో అధికారుల జోక్యం చేయడం ఖర్చులను ఎక్కువగా ఉన్నవి. ప్రస్తుత వ్యవహారాలను చక్కపరచడానికి ఈ క్రింది చర్యలు చేయించాలి: (1) పరిపాలనా నిర్వహణ వ్యవహారంలో ప్రస్తుతం ఉన్న చిక్కు పద్ధతులను తొలగించాలి. (2) పెద్ద అధికారుల బాధ్యతలను ఎక్కువ చెయ్యాలి. (3) రెవెన్యూ శాఖ ఉద్యోగులను సగానికి సగం తగ్గించాలి. (4) చిన్న ఉద్యోగుల జీతాలను నూటికి రూ 25 ఎక్కువ చెయ్యాలి. (5) ప్రజలకు ఉద్యోగులమధ్య సన్నిహిత సహకారం నెలకొల్పాలి. అవసరమైతే ఏటి పరిశీలనకొక సంఘాన్ని నియమించాలి. ప్రజా సంబంధాలు, ప్రచారానికి ప్రత్యేకశాఖను ఏర్పాటు చెయ్యాలి."

జమీందారీ గ్రామోద్యోగుల వేతనాలు

జమీందారీ గ్రామోద్యోగులకు రైత్వారీ గ్రామోద్యోగుల తోపాటు సమాన వేతనాలు ఇవ్వమని శ్రీ పి. వెంకటస్వామిరెడ్డి ఇట్లా విజ్ఞప్తిచేశారు: "జమీందారీ ప్రాంతాల్లోని నీటిపారుదల సౌకర్యాల నిర్మాణాలకు చాలా కాలంగా మరమ్మతులు జరగలేదు. వాటిని బాగుచేయిస్తే, బాటికింద సాగయ్యే భూములకు అభివృద్ధిపన్ను మినహాయింపు సౌకర్యమివ్వాలి."

నెల్లూరు జిల్లాలో 10 వేలమందికి వారి భూములను ఖాళీ చేయమని కోరుతూ ఉత్తరువులిచ్చారని శ్రీ వి. శంకరయ్య వివరించి సాగు చేసుకొంటున్న భూములనుంచి రైతులను తొలగించవద్దని అభ్యర్థించారు.

అసుభవంలేని కలెక్టర్లు

అటుతరువాత శ్రీ ఎ. బాపినీడు మాట్లాడుతూ ఇట్లా చెప్పారు: "ఇది వరకు పది సంవత్సరాల అనుభవం ఉన్న సబ్ కలెక్టర్లను జిల్లా కలెక్టర్లుగా నియమించేవారు. కలెక్టర్లను జిల్లా కలెక్టర్లుగా నియమించుతున్నారు. ఇటువంటి కలెక్టర్లు ప్రజా ప్రతినిధుల మాటలను సానుభూతితో వినిపించుకొనడం లేదు. భూమి సంస్కరణలను సాధ్యమైనంత త్వరగా అమలు చెయ్యాలి. ఇతర అదాయాలతో కూడా పరిమితి నిర్ణయించే విషయం ఆలోచించాలి."

రాజకీయ బాధితుల సమస్య

రాజకీయ బాధితులకు భూములు ఇచ్చే వ్యవహారాన్ని త్వరగా పరిష్కరించమని అభ్యర్థించుతూ శ్రీయుత పి. అచ్యుతన్న రాజా ఇట్లా ప్రసంగించారు. "రాజకీయ బాధితుల భూముల సంపిణీ వ్యవహారంలో ఆలస్యం జరుగుతున్నందువల్ల ముఖ్యంగా భూములు కావాలని దరఖాస్తుచేసిన ఆడవాళ్లకు కూలాలు ఇబ్బందిగా వున్నది. భూమి సంస్కరణలను ఆలస్యం చేస్తున్నారు. కనుక కౌలుదారులను భూములనుంచి బళ్ళగొట్టడం ఎక్కువ అయింది. అట్లా భూములనుంచి ఖాళీచేసినవారికి ఇతరత్రా ఇంకా ఇవ్వాలి. సంకటమయంగా గ్రామోద్యోగులను ఇచ్చే పద్ధతి నిర్దేశ చెయ్యాలి."

పేలైనంత త్వరగా జమీందార్లకు పరిహారం చెల్లించమని రాజా వారి సూర్యనారాయణరాజు కోరారు.

జమీందారీ ప్రాంతాల్లోని చెరువులవంటి చిన్ననీటి వనర్లను మరమ్మతు చేయించి కొత్తవాటిని నిర్మించమని శ్రీ పి. నరసింహప్పారావు కోరారు. రెవెన్యూ బోర్డును రద్దు చెయ్యమని కూడా చెప్పారు.

భూమిశిస్తు వసూలులోని అవకతవకలను సరిచేసి రైతులకు ఇంకా ఎక్కువ శ్రద్ధగట్టా అందజేసే ఏర్పాటుచేసి, లెఖ్ఖలను సరిగ్గా వ్రాసే విషయంలో గ్రామాధికారులకు శిక్షణ ఇస్తుందమని శ్రీ వి. శివయ్య విజ్ఞప్తి చేశారు.

శ్రీకాకుళం జిల్లాలోని చెరువులను బాగుచేయించి తుళ్ళి బాటినుంచి రైతులకు నీరు అందించేటట్లు ప్రభుత్వం ఇంత వరకు నిర్లక్ష్యం చేశారని శ్రీ ఎస్. రాములు విమర్శించారు.

రెవెన్యూశాఖనుసంస్కరించి రెవెన్యూ బోర్డును రద్దు చెయ్యమని శ్రీ పి. వెంకటేశ్వరు కోరారు. ఇంకా ఇట్లా చెప్పారు: "జమీందారీల రద్దుచట్టాన్ని ముఖ్యంగా సౌంతి కమతాలకు సంబంధించిన 12వ నిబంధనను సవరించవలసిన అవసరాన్ని ప్రభుత్వం గుర్తించాలి. విశాలాంధ్ర ఏర్పడకముందే భూమిశిస్తు సంస్కరణలను అమలుజరపాలి. అవసరాధ బుకుం చెల్లించి జంజర్లను సాగుచేసుకొంటున్నవారికి పట్టాలు ఇవ్వాలి. అంచనాల పద్ధతిలో భూమిశిస్తు విధించాలి. 20 ఎకరాల మాగాణి లేదా అంతే ఫలసాయం వచ్చేమెట్టకంటే ఎక్కువ ఎవరికీ ఉండరాదని నిర్ణయించాలి."

మగపర్సులు కూడరని శ్రీ త్రివేది అభిప్రాయం

క్షయాసుపత్రి ఏర్పాటులో విశాఖ పౌరుల శ్రద్ధలోపం

(స్వీయ విలేఖరి)

విశాఖపట్టణం, మార్చి 13: పర్సుల సహకార్యతో రోగం నయం నయమైపోతుందనీ, పెంగపర్సులను నియమించటం అర్థరహితంగా ఉన్నదనీ సహకార మంత్రి శ్రీ త్రివేది అభిప్రాయపడ్డారు.

విశాఖ పౌరులు ఒక క్షయాసుపత్రి నెలకొల్పడానికి అవసరమైనా సహాయాలు చేయలేకపోయారు కాబట్టి, ఇక్కడ అలాటి చికిత్సాలయం ఏర్పడే అవకాశం లేదని ఆరోగ్యమంత్రి శ్రీ వెంకటరావు అన్నారు.

కింగ్ జార్జి ఆసుపత్రి, పర్సులక్ష్మాలు జార్జికోత్సవం శ్రీ పి. యం. త్రివేది అధ్యక్షతన విశ్వ జరిగింది.

శ్రీమతి త్రివేది, పర్సులకు బహుమతులు పంచిపెట్టారు.

శ్రీ కళావెంకటరావు త్రివేది మంత్రులకు అభ్యర్థనం చెప్పుతూ.

రెండవపంచవర్ష ప్రణాళికలో, ఆరోగ్య, వైద్యశాఖలకు ఎంత తేటాయించారో వివరించి, "నెల్లూరులో క్షయవ్యాధి కేంద్రం ప్రణాళికారంతో కొంతవరకు పని చేస్తున్నది, గుంటూరులో జాతీయాలంలో, క్షయ చికిత్సాకేంద్రం ఏర్పడుతుంది. విశాఖపట్టణంలో క్షయచికిత్సాకేంద్రం స్థలం ఉన్నంతవరకూ ఏర్పడుతుందనే ఆశ పెట్టుకోవద్దు. విశాఖపౌరులు, ఒక లక్ష రూపాయలు సేకరించి తీయలేకపోయారు." అన్నారు.

శ్రీ త్రివేది, పర్సులవల్ల నే, నిజానికి రోగం నయం కావడంలేదు అన్నారు. "పెంగపర్సులను" ఆసుపత్రులలో ఉంచటం తమకు ఏమాత్రమూ సమ్మతం కాదనీ, పెంగపర్సులను నియమించటంలో అర్థంలేదనీ అన్నారు.

మేజరు జి. వి. యస్. మూర్తి, ఆసుపత్రి సిబ్బంది, శ్రీమతి రంగనాయకమ్మ పర్సులక్ష్మాలు నివేదిక చదివారు.

పర్సులక్ష్మాలు పి. జ్ఞానమ్మ, జాబ్యంశెట్టి.

దుర్గాపూర్ ఉక్కు యంత్రాగారం

జులైనాటికి సంతకాలు

లండను, మార్చి 14: దుర్గాపూర్ ఉక్కు యంత్రాగార నిర్మాణానికి సంబంధించిన ఒప్పందంపై సంతకాలు జులైనాటికి జరుగగలవని బ్రిటిషు వాణిజ్యమంత్

రైల్వే కార్మిక సంఘాల మధ్యస్థత

వాసవాడా, గురుస్వామి ఒప్పందం

న్యూఢిల్లీ, మార్చి 14: అఖిలభారత రైల్వే పనివారల సమాఖ్యకూ జాతీయ రైల్వే పనివారల సమాఖ్యకూగల వివాదాలు పరిష్కారమయినట్లు తెలుస్తున్నది.

నిన్న రాత్రి రైల్వే మంత్రి శ్రీ లాల్ బహాదూర్ శాస్త్రి, శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌ల సమక్షాన అఖిలభారత సమాఖ్య కార్యదర్శి శ్రీ గురుస్వామి, జాతీయ సమాఖ్య అధ్యక్షుడు శ్రీ వాసవాడాలకు ఒప్పందం కుదిరిందని తెలుస్తున్నది.

ఈ ఒప్పందం ప్రకారం ఉభయ సంస్థలూ వచ్చే అక్టోబర్ లోగా కలిపి వేయటం జరుగుతుందనీ, అక్టోబర్ లో కాక మరొక సారి జరుగుతుందని తెలుస్తున్నది. ఒప్పందం అమలుకు రెండు సంస్థల ప్రతినిధులలో ప్రతి సంఘానికీ సమిష్టి సంఘాలను ఏర్పాటు చేస్తారు.

ఈ ఒప్పందానికి శ్రీ జయప్రకాశ్ కృషి చాలావరకు కారణమయిందని తెలుస్తున్నది. నిన్న రాత్రి సమాలోచనల్లో శ్రీ రేల్వే కార్మికమంత్రి శ్రీ ఖందూభాయ్ దేశాయ్ కూడ పాలొన్నారు.

1953 మరకూ అఖిల భారత సమాఖ్య జాతీయ సమాఖ్య ఉండేవి. 1953 లో వాటిని ఏకం చేశారు కాని, గత సంవత్సరం అవి మళ్ళీ వేరుపోయినవి.

పోర్చుగల్‌కు డలెస్ పక్కతాళం

శ్రీ స్టాచీ విమర్శ

కలకత్తా, మార్చి 14: కార్మిక మంత్రివర్గంలో సభ్యుడుగా వుండిన శ్రీ జాన్ స్టాచీ, గోవా విషయమై పోర్చుగీసు వాదనకు శ్రీ డలెస్ పక్కతాళం వేయడాన్ని నిరసించాడు.

"గోవా, పైప్రెస్‌లకు స్వయం నిర్ణయాధికారం యివ్వాల్సిన సమయం వచ్చినప్పుడు." భారత ప్రభుత్వ వైఖరిని బ్రిటన్ అధికారపూర్వకంగా సమర్థించడంకుదు విచారంగా వున్నది."

"బ్రిటిష్ - భారతదేశాల సంబంధాలు బ్రిటిష్ - పోర్చుగీసు సంబంధాల కంటె ఎక్కువ ప్రాముఖ్యం కలవి" అని అన్నారు.

పోర్చుగీసు స్వదేశీయ ప్రజాభిప్రాయం తెలుసుకునేందుకు శ్రీ స్టాచీ అన్నారు.

సైప్రెస్‌ను గురించి ప్రజాభిప్రాయం కనుగొనేందుకు శ్రీ స్టాచీ అన్నారు.

సైప్రెస్‌కు ముందు స్వాతంత్ర్యం ఇవ్వాలి

శ్రీ కృష్ణమీనన్ అభిప్రాయం

న్యూయార్క్, మార్చి 18: సైప్రెస్‌కు ముందు స్వాతంత్ర్యం ఇవ్వాలనీ, ఆ పైన ఆ ద్వీపం ఏ పక్షాన చేరుతుందో నిర్ణయించుకోవచ్చనీ భారత మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్, ఇక్కడి ఐక్యరాజ్య సమితి పత్రికా విలేఖరుల సంఘం విందులో ప్రసంగిస్తూ తమ అభిప్రాయం ప్రకటించారు.

స్వాతంత్ర్యం లేక, పరాయి పరిపాలన ఉన్న సమయంలో చేసే నిర్ణయాలు, ఇచ్ఛాపూర్వకమైనవి కావలేవు అని శ్రీ కృష్ణమీనన్ అన్నారు.

ఈ మారు ఐక్యరాజ్య సమితిలో సైప్రెస్ సమస్య చర్చించ వచ్చునో కూడదో అనే ప్రశ్నవస్తే, భారతదేశం ఏ విధంగా వోటు చేస్తుందని ఒక విలేఖరి ప్రశ్నించారు. (ఇదివరలో రెండు సార్లు ఈ ప్రశ్న వచ్చినప్పుడు భారత ప్రతినిధి వోటు చెయ్యలేదు).

ఆ తరుణం వచ్చినప్పుడు అప్పటి పరిస్థితుల్ని బట్టి నిర్ణయం చేస్తారని శ్రీ మీనన్ జవాబిచ్చారు.

కాశ్మీరు విషయమై అపప్రచారం

కాశ్మీరు సమస్య అయోమయంగా అర్థం కాకుండా ఉందని ఒక విలేఖరి అన్నారు. ఈ సమస్య గురించి అపప్రచారం, అసత్యాలూ కొందరు వ్యాపింపచేస్తున్నందువల్ల అయోమయంగా కనపడేమాట నిజమేనని శ్రీ కృష్ణమీనన్ చెప్పారు.

అయితే కాశ్మీరు గురించి అంతర్జాతీయ రంగంలో భారత ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను ఎన్నడూ అతిక్రమించదని శ్రీ మీనన్ స్పష్టపరిచారు. అయితే ఆ వాగ్దానాలను పాటించడానికి, పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయో లేదో గమనించాలనేమాట మరిచిపోకూడదన్నారు ఏ సమస్యలో కాని ఎన్ని చిక్కులున్నప్పటికీ కాని శాంతియుతంగానే పరిష్కరించాలని భారతదేశం అభిప్రాయం.

రాజ్యాంగ నిర్మాణరీత్యా కాశ్మీరు భారతదేశంలో వ్యాయసమానుసారం రాజకీయంగానూ కూడా అంతర్భాగమేనని శ్రీ మీనన్ స్పష్టపరిచారు.

అమెరికా భారత దేశాల స్నేహం

అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ డలెస్ భారత ప్రధానితో మాట్లాడినందువల్ల ఉభయ దేశాల మధ్య సానుభూతి పెరిగిందా అని ఒకరు ప్రశ్నించగా, సంభాషణల సమయంలో తాము కక్షడలేదని శ్రీ మీనన్ చెప్పారు. అయితే ఈ రెండు దేశాల మధ్య తగవు లేవన్నా ఉన్నాయనుకోడం పెద్ద పొరపాటన్నారు. శ్రీ డలెస్‌తో వ్యక్తిగతరీతి చెప్పదగిన సముఖ్యంగానే ఉన్నాయి. భారత దేశంలో అమెరికా పట్ల విరోధభావమేమీ లేదు. అమెరికన్ వార్తా పత్రికలు కొన్నిటిలో కనపడే వక్రభావాలమాటనీ, ఇవి అమెరికన్ జీవన విధానం అనుకోడం ఎంతో పొరపాటవుతుందో, అమెరికా పట్ల భారతదేశంలో విరోధభావం ఉందనుకోడం కూడా అంత పొరపాటే అన్నారు.

సహాయంచేసే సంకల్పం

సైప్రెస్ సమస్యల పరిష్కారానికి మిత్రరాజ్యాలకు సహాయపడ్డానికి అమెరికా సిద్ధంగా ఉందనికూడా అమెరికా విదేశాంగశాఖోద్యోగి ప్రకటించారు.

వాషింగ్టన్‌లోని బ్రిటిష్ రాయబారి సర్ రోజర్ మాకిన్స్ ఇవాళ అమెరికా విదేశాంగశాఖ ఉపమంత్రిని కలుసుకుని ఈ విషయమై ప్రసంగించారు.

అమెరికా వైఖరికి అంతర్జాతీయ చెందుతున్న బ్రిటిష్ వారిని అమెరికా తప్పక తృప్తి పరుస్తుందని విదేశాంగ శాఖోద్యోగి అన్నారు.

సైప్రస్‌కు అమెరికా వత్తాసి

ఆచరణయోగ్యం అయినంతవరకే నట

వాషింగ్టన్, మార్చి 14: సైప్రస్ సమస్యా పరిష్కారానికి ఆచరణయోగ్యమూ, న్యాయమూ అయిన పద్ధతికి దారితీయగలదా అని అమెరికా సహకారం ఇవ్వగలదని అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్ ప్రకటించారు.

"అమెరికాకు సన్నిహితులయిన మిత్రులు ఇద్దరు తగాదాకు దిగిన ప్రాంతమే సైప్రస్" అని వర్ణించారు. ఉత్తర అట్లాంటిక్ మండలి ఏర్పాటు దృష్ట్యా ఇరువురిపట్ల స్నేహభావంతో అమెరికా వ్యవహరించ గలదని చెప్పారు.

అమెరికా రక్షించిందని శ్రీ ఈడెన్ అలక

లండన్, మార్చి 14: గ్రీసు కమ్యూనిస్టులపాలు గాకుండా అమెరికా అడ్డుపడ్డదని గ్రీసు ప్రధాని చేసిన ప్రకటనకు బ్రిటిషు ప్రధాని శ్రీ ఈడెన్ అభ్యంతరం చెప్పారు.

"ఇనుపతెర జనుక మాతమైపోకుండ మిమ్మల్ని రక్షించింది యుద్ధకాలపు ప్రధాని శ్రీ చర్చిల్ కాదా?" అని సైప్రస్ పై చర్చలో మాట్లాడుతూ ప్రశ్నించారు. ప్రభుత్వ విధానాలను శ్రీ ఈడన్ నిశితంగా విమర్శించారు.

ఏమయినా సరే సైప్రస్‌లో బ్రిటన్ నిలవ దొక్కుకుని వుండటానికి నిశ్చయించుకుందని శ్రీ ఈడెను సమాధానంగా చెప్పారు.

సైప్రస్ పట్ల బ్రిటిషు విధానాలకు కామన్సు సభ ఆమోదం తెలిపింది.

పుకారియోస్

సెబిలిస్ దీవులు, మార్చి 14: సైప్రెస్ నుంచి బహిష్కృతులైన మతి గురువు మకారియోస్ మరి ముగ్గురు నాయకులు నేడు యిక్కడకు చేరుకున్నారు.

నికోసియాలో విప్లవ చర్యలు

నికోసియాలో ఒక బ్రిటిష్ పోలీసు ఉద్యోగిని విప్లవకారులు కాల్చి చంపారు. కార్మికులు నగరంలో సమ్మెను కొనసాగిస్తూనే వున్నారు. సైనికులు గ్రీకుల యిళ్ళను సోదా చేయడం ప్రారంభించారు.

ప్రాంతీయ దృక్పథమనే సిందబాదులో ఇటీవల పచ్చింది

ప్రభుత్వ కృషిని ప్రతిపక్షం గుర్తించినందుకు డా॥ రామకృష్ణరావు కృతజ్ఞత

పార్టీ ప్రయోజనాలకోసం సమ్మెలు చేయించినా ఉత్పత్తి దెబ్బతినలేదని శ్రీ వినాయకరావు వివరణ

[ఆంధ్రపత్రిక విలేఖరి]

హైదరాబాద్, మార్చి 15: "మొట్టమొదట అభివృద్ధిపథకాలన్నింటిని రాష్ట్రమంతటిని దృష్టిలో పెట్టుకుని అమలుజరిపిన వేగాని ఏ ఒక్క ప్రాంతాన్ని ఉద్దేశించినవీ కావు. ఇంతకూ ప్రాంతీయదృక్పథంతో ఆలోచించడమనేది ఇటీవలవచ్చిన దేగాని మొదట ఇటువంటిఆలోచనేలేదు." అని బడ్జెట్ చర్చలో కలిపించుకుని ముఖ్యమంత్రి డాక్టరు బూర్గుల రామకృష్ణరావు నిన్న అన్నారు.

దాదాపు శతాబ్దన్నర జరిపియిన హైదరాబాద్ రాష్ట్రం ఇక భాషా ప్రాంతాలుగా విడిపోవనున్నది. కనుక సమష్టి హైదరాబాద్ శాసనసభలో ఇదే చివరిబడ్జెట్ అనే విషయం దృష్టిలోపెట్టుకొని బహుశా ముఖ్యమంత్రి ఇలా మాట్లాడిఉంటారు.

ఎన్నికలయినప్పటినుంచి ఇంతవరకు రాష్ట్రప్రభుత్వంచేసిన పనులకు సభ్యులను ముఖ్యమంత్రి ప్రశంసించారు. "ఇంతవరకు ఈ సభ మొత్తం 128 బిల్లులను ఆమోదించారు. వాటిలో కొన్ని చాలా ప్రశంసనీయమైనవి ఉన్నవి. సోషలిస్టు సమాజవ్యవస్థ నిర్మాణానికి సహాయపడతాయి" అని వివరించి ప్రభుత్వం చేసిన మంచిపనులను గురించి నందుకు ప్రతిపక్ష సభ్యులకు ముఖ్యమంత్రి కృతజ్ఞతతెప్పారు.

వాస్తవాలను గమనించిన బడ్జెట్

బడ్జెట్‌పై చర్చకు సమాధానం చెబుతూ ఇది వాస్తవాలను గమనించిన బడ్జెట్ అని ఆర్థికమంత్రి శ్రీ వినాయకరావు అన్నారు. (ఈ ప్రసంగం నిన్న కొంత ప్రకటించాం).

బూర్జువా అని అనలేదే!

ఆర్థికమంత్రి ఇట్లా అన్నారు: "ఇదివరకుపలె ఇదొక భూస్వాములు బూర్జువాల బడ్జెట్ అని విమర్శించనందుకు ప్రతిపక్షానికి కృతజ్ఞత చెబుతున్నాను. గత అయిదు సంవత్సరాల్లో రాష్ట్రంలో చాలా అభివృద్ధి జరిగింది. విద్యాసౌకర్యాలు ఎక్కువైనవి. పశువులు ఎక్కువగా పందుతున్నవి. పరిశ్రమల్లో ఇదివరకుకంటె ఎక్కువ వస్తువులు తయారవుతున్నవి."

పరిశ్రమల ఉత్పత్తి బాగా ఉంది

"కొత్తగా భూమి సాగులోకి రావడమేకాక సగటున ఎకరానికి పండే పంటకూడా పెరిగింది. ఈ మేడు పరిశ్రమల్లో సమ్మెలు కొంచెం ఎక్కువే అయినా వాటివల్ల వస్తువుల ఉత్పత్తికి ఇబ్బందేమీ కలగలేదు. ఈ సమ్మెలలో ఎక్కువ భాగం రాజకీయోద్దేశాలతో, పార్టీల ప్రయోజనాలకు జరిగినవే."

వడ్డీద్వష్టి

"రాష్ట్రంలోని పెట్టుబడిదారులలో పరిశ్రమల మన స్తత్వం కనిపించదు. వడ్డీరూపంలో డబ్బు సంపాదించాలని వారి కోరిక. దీనికి జాగీర్ దార్లను రద్దుచేయడం చాలా దోహదమిచ్చింది. వారికి ఇటువంటి మన స్తత్వం ఉండడంవల్లనే ప్రభుత్వ కృషితో వారికి సంబంధమివ్వడం సాధ్యంకాలేదు. రాష్ట్రశ్రేయస్సుకు ఉపయోగపడే పరిశ్రమల నిర్వహణ సంస్థలలో ప్రాతినిధ్యం తీసుకోమని నేను చేసిన విజ్ఞప్తిపట్ల వారు తగినంత ఉత్సాహం చూపించలేదు."

సర్చార్జి ఉండదని తెలంగాణాకు హామీ

"ఆంధ్రలో వలె కాక తెలంగాణాలో పన్నులు ఇప్పటికే చాలా ఎక్కువ కనుక భూమి సిస్టు సర్ చార్జీ తెలంగాణాకు వర్తింప చేయబోమని ఆంధ్రయింకుకుందని శ్రీ ఈడెను సమాధానంగా చెప్పారు.

సైప్రస్ పట్ల బ్రిటిషు విధానాలకు కామన్సు సభ ఆమోదం తెలిపింది.

పుకారియోస్

సెబిలిస్ దీవులు, మార్చి 14: సైప్రెస్ నుంచి బహిష్కృతులైన మతి గురువు మకారియోస్ మరి ముగ్గురు నాయకులు నేడు యిక్కడకు చేరుకున్నారు.

నికోసియాలో విప్లవ చర్యలు

నికోసియాలో ఒక బ్రిటిష్ పోలీసు ఉద్యోగిని విప్లవకారులు కాల్చి చంపారు. కార్మికులు నగరంలో సమ్మెను కొనసాగిస్తూనే వున్నారు. సైనికులు గ్రీకుల యిళ్ళను సోదా చేయడం ప్రారంభించారు.

అల్జీరియా విప్లవకారులకు ఈజిప్టులో శిక్షణ

ఇవ్వడంలేదని ఫ్రెంచి విదేశాంగమంత్రికి శ్రీ నజీర్ అభయం

కైరో, మార్చి 15: "కొద్దిమాసాలుగా ఈజిప్టులో అల్జీరియన్ విప్లవకారులకు ఎవరికీ శిక్షణ యివ్వడంలేదని ప్రధాని నజీర్ నాకు నమ్మకంగా మాట యిచ్చారు" అంటూ ఫ్రెంచి విదేశమంత్రి శ్రీ పినే గతరాత్రి పారిస్ తిరిగి వెళ్లబోయేముందు చెప్పారు.

ఉభయుల తిరపున వెలువడిన ఒక ప్రకటనలో "చర్చలు స్నేహపూర్వకంతో విరోధమాలుగా జరిగాయి" అని పేర్కొన్నారు. స్వేచ్ఛగా వెల్లడి అయిన ప్రజాభిప్రాయానికనుగుణంగా శాంతియుతపద్ధతులలో ఉత్తరాఫ్రికా సమస్యలు పరిష్కారం కావడమే తమ ఆశయమని శ్రీ నజీర్ తెల్పినట్లు కూడా యీ ప్రకటనలో వుదహరించారు.

శ్రీ పినే అంతకు ముందు ఈజిప్టు విదేశాంగమంత్రి శ్రీ ఫౌజీతో గంటసేపు చర్చించారు.

ఉత్తరాఫ్రికా, పశ్చిమ ఆసియా వ్యవహారాల గురించి పినే - నజీర్‌లు స్వేచ్ఛగా చర్చించుకున్నారని ఫ్రెంచి ప్రతినిధిరారానికి చెందిన ఒకరన్నారు. చాలా ముఖ్యమైన విషయాలు విరోధమాటంగా మాట్లాడుకున్నారని శ్రీ పినే కూడా చెప్పారు.

సిరియా అధ్యక్షుడు కౌవాట్లీ-అరబియా రాజును కూడా పినే కలుసుకుని సంభాషించారు. అరబ్ అగ్రనాయకత్రయంతో శ్రీ పినే జరిపిన చర్చలకు చాలా ప్రాముఖ్యం యిస్తున్నారు.

అరబ్‌ల మనస్సులను కష్టపెట్టకుండా వుండాలనే ఫ్రాన్సు కోరుకున్నది. లేకపోతే ఉత్తరాఫ్రికా జాతీయ వాదులను మరింతగా "అరబ్ పాణి" రెచ్చగొట్టగలదని వారి భయం.

శ్రీ పెబ్రూతో సుదీర్ఘ సంభాషణల సంతృప్తికరంగా జరిపినట్లు కూడా శ్రీ పినే చెల్లడించారు.

అమెరికా అధ్యక్షపదవి

ప్రాథమిక ఎన్నికలో నిక్సన్‌కు ఓట్లు

మాంచెస్టర్ (న్యూహాంప్‌షైర్), మార్చి 14: నిన్న జరిగిన అమెరికా అధ్యక్షుడు ప్రాథమిక ఎన్నికలో ఉపాధ్యక్షుడు శ్రీ రిచర్డు నిక్సన్‌కు ఎక్కువ వోట్లు వచ్చాయి. శ్రీ నిక్సన్‌ను ఆయన రిపబ్లికన్ పార్టీ సభ్యులే తీవ్రంగా విమర్శిస్తున్నారు.

శ్రీ ఐసెన్‌హోవరు, శ్రీ కిఫావర్ (డెమొక్రాటిక్ పార్టీ) కూడా యీ పోటీలో గెలిచారు. అధ్యక్ష పదవికి ప్రతిపాదనలు చేసేందుకు ఆగస్టులో సదస్సు జరుగుతుంది. దానికి నిన్న ప్రతినిధులను ఎన్నుకున్నారు.

బొంబాయి మార్కెట్

బొంబాయి, మార్చి 15:

కండి (100 తు.)	177-12-0
బంగారం తులం 1 కి	104-0-0
సబరసు	64-0-0
పేరుకోళగ విత్తులు	88-0-0
ఆవిశె విత్తులు	88-0-0
ఆవిశె నూనె	21-0-0
ఆముదం విత్తులు	
పేరుకోళగ నూనె మణుగు	
సైనర్ విత్తులు	87-12-0

ట్యునీషియా స్వాతంత్ర్య ప్రకటన

పారిస్, మార్చి 15: ట్యునీషియా స్వాతంత్ర్య ప్రకటన ముసాయిదాపై ఫ్రెంచి-ట్యునీషియన్ ప్రతినిధులు ఒప్పందం కుదుర్చుకున్నారు. అయితే యింకా కొన్ని అంశాలు తేలవలసి వున్నవి.

"ఒకరిపై ఒకరు ఆధారపడే" సూత్రంపై ట్యునీషియాకు స్వాతంత్ర్య ప్రదానం జరుగబోతున్నది.

జోర్డాన్ రాజుకు ఈడెన్ సమాధానం

అమ్మన్, మార్చి 14: బ్రిటిషు ప్రధాని శ్రీ ఆంథోనీ ఈడెన్ పంపిన ప్రత్యేక సందేశాన్ని జోర్డాన్ రాజుకు నేడు మాజీ రాయబారి శ్రీ ఆలెన్ కిర్క్‌బ్రైడ్ అందజేశారు.

గ్లబ్ పాషా కారణాలు, జోర్డాన్ సైన్యంలో బ్రిటిషు వుద్యోగులపోకడ వివరాలు తెలుపుతూ రాజు హుస్సేన్ పంపిన లేఖకు యిది ఈడెన్ జవాబు.

ఇరాక్ మధ్యవర్తిత్వం

లండన్, మార్చి 14: ఇరాక్, జోర్డాన్ రాజులు నేడు సోదర భావంతో సరిహద్దులో కలుసుకొని అరబ్ సమస్యల గురించి చర్చించుకున్నారని అమ్మన్‌నుంచి వార్త.

గ్లబ్ పాషా బర్తరఫ్ ఫలితంగా జోర్డాన్-బ్రిటన్‌ల మధ్య ఏర్పడిన ఉద్రిక్త స్థితిని తొలగించడానికి ఇరాక్ రాజు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది.

16-3-56 శుక్రవారం విడుదల

చిత్రం మొదటినుంచి, కడవరకు మిమ్మల్ని ఉర్రూతలూగించేటట్లు చేసే ఈ పేరాశలోకి బ్రహ్మాండమైన కథకుడుప్రుబ్ధ నిర్వాణ పోస్యచిత్రం.

దేవేంద్ర గోయల్ వారి

★ అల్ బేలి ★

కారాగణం: గీతాబాలి, ప్రదీప్ కుమార్, జాన్నీవాకర్,

హిందీ తెరకు సంబంధించిన జాదూపు అందరు హాస్యనటకులు గలరు.

సంగీతం: రవి.

శ్రీ మారుతి సినీ మూ — : విజయవాడ

సెలెక్టు టాకీస్ — విశాఖపట్నం

28—3—56 నుండి

శ్రీ లక్ష్మీ పిక్చర్ ప్యాలస్ — గుంటూరు

మినర్వా టాకీస్ — విజయనగరం

మీ పట్టణంలోని మీ అభిమాన థియేటర్‌లో చిత్రాన్ని చూడటం మానకండి.

గుడ్ విన్ వారి విడుదల

భారత శబ్దచిత్ర రజతోత్సవం

ప్రథమనిర్మాత శ్రీ ఇరానీకి సన్మానం

బొంబాయి, మార్చి 14: భారతశబ్దచిత్రనిర్మాణ పరిశ్రమకు నేటితో 25 ఏళ్లు నిండినవి. ప్రథమశబ్ద చిత్రం ఆలం ఆరా ను శ్రీ అర్దేషీర్ ఇరానీ 1931 మార్చి 14 వ తేదీన ప్రదర్శించారు. ఆ తరవాత దేశంలో వివిధ భాషల్లోను కలిపి 4800 చిత్రాలు తయారైనాయి.

బొంబాయి ఫిలిం జర్నలిస్టుల సంఘం ఈ సందర్భంలో నేడు శ్రీ అర్దేషీర్ ఇరానీకి సన్మానం చేసింది. "ఈ వాడు ఈ దేశంలో తయారయిన చిత్రాలకు ఖ్యాతి వచ్చింపంటే అది ధ్యాయంగా మీకు చెందింది. 1931 మార్చి 14 వ తేదీన మీరు చిత్రనిర్మాణంలో సమయాన్ని స్థాపించారు" అని సన్మాన పత్రికలో ఆయన్ను ప్రశంసించారు.

బొంబాయి మేయరు పదవిలోకి వచ్చిన ప్రథమ మహిళ శ్రీమతి సులోచనా మోడీ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ శ్రీ ఇరానీని ప్రశంసించింది. భారతీయ శబ్దచిత్ర పరిశ్రమ కోటి సినంత అభివృద్ధి చెందలేదనీ, ప్రభుత్వం ఇచ్చే సహాయం ఉపయోగించుకుని విద్యా, సాంస్కృతిక విషయ చిత్రాలను తయారు చేయాలనీ సూచించింది.

శ్రీ ఇరానీ విజ్ఞప్తి

ప్రజ్ఞావానికి శ్రీ ఇరానీ జవాబిస్తూ తాను చిత్రాలు తయారు చేసినప్పుడల్లా పరిశ్రమ పురోగతి అధికమయినా, నిర్మాతలు ఉత్తమ చిత్రాలను తయారుచేసేందుకు ప్రయత్నించే వాళ్లనీ, ఈ వాడు ఎంతో చక్కటి పరిశ్రమలు. ఉన్నా విదేశ చిత్రాలతో పోటీయయినవి మన నిర్మాతలు తయారు చేయలేక పోవటం విచారం కలిగిస్తున్నదన్నారు. ఈ రజతోత్సవ సంవత్సరంలోనయినా భారతీయ నిర్మాతలంతా చేయకలిపి కళాత్మక మయిన చిత్రాలను తక్కువ ఖరీదులో తక్కువ వ్యవధిలో తీసేందుకు ప్రయత్నించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అగ్రరాజ్యాల ఆయుధ విసర్జన సమస్యలు

లండన్, మార్చి 14: ఆయుధ విసర్జనపై పశ్చిమదారంలో క్షయ్యతో పాశ్చాత్య రాజ్యాల సంప్రతింపులు ప్రారంభం కాక మునుపు తమ విభేదాలను సర్దుబాటు చేసుకోవడానికి మూడు దేశాల నిపుణులు విశ్వప్రయత్నం చేస్తున్నారు. బ్రిటన్, ఫ్రాన్సుల ప్రతిపాదనలకు అమెరికా చాలా ఆర్భాటంతో రాలు పెట్టింది. సోవియట్ కూటమి ప్రతిపుకు బ్రిటన్, ఫ్రాన్సులు మరింత మెంగుమూపుతున్నాయని అమెరికా ఆలక.

రష్యాతో సహా ఐదు రాజ్యాలకు సభ్యత్వం గల ఆయుధ విసర్జన ఉప సంఘం సోమవారంనాడు యిక్కడ సమావేశమవుతుంది.

కీన్యా గోవా సమితికి పరిగణన నిరాకరణ

నైరోబీ, మార్చి 14: తూర్పుఆఫ్రికా గోవన్ జాతీయ సమితిని రిజిస్టరు చేయడానికి నిరాకరించిన కీన్యా రిజిస్ట్రారు చర్యపై సమితి పెట్టుకున్న దరఖాస్తును గవర్నరు కొట్టివేశాడు. ఇందుకు కారణం తెలుపలేదు.

శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా యీ సమితి ప్రవర్తించవచ్చునన్న వుద్దేశంతో దీనిని రిజిస్టరు చేయడానికి రిజిస్ట్రారు నిరాకరించాడు. గోవా విముక్తి ఉద్యమాన్ని బలపరచడం యీ సమితి లక్ష్యం.

శ్రీ లంకలో మద్య నిషేధం

కొలంబో, మార్చి 14: బుద్ధ జయంతి వుత్సవ, చందర్భంలో మే 28 నుంచి 30 వరకు ఒక వారం రోజులపాటు శ్రీ లంకలో పూర్తి మద్యనిషేధం అమలులో ఉంటుందని తెలిసింది. ప్రభుత్వం అప్పుడే లైసెన్సు దారులకు ఆ విషయం అనేకసారి చెప్పిందట.

దేశంలో అసలు మద్య నిషేధం అమలు జరపాలని అధికారంలో వున్న ఐక్య జాతీయ పక్షం అభిప్రాయం విచారణసంఘం యీ అంశాన్ని పరిశీలిస్తోంది.

అమెరికా వర్ణ సమస్య

ఔదార్యం అవసరమని అధ్యక్షుని విజ్ఞప్తి

వాషింగ్టన్, మార్చి 14: జాతి సమస్యలపట్ల ఉదార వైఖరి అవలంబించాలని దక్షిణాది రాష్ట్రాలకు అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ నేడొక విజ్ఞప్తి చేశాడు. నీగ్రోలలోగాని తెల్లవారిలోగాని అతివాదులు పరిస్థితిని దక్కబరచలేదని కొద్ది ఇంగితజ్ఞతాన్ని అమెరికన్ ప్రజలు ప్రదర్శిస్తే కాలంతో అంటూ రాజ్యాంగాన్ని అమలుపరచడానికి తాము కృతనిశ్చయులైయున్నామని చెప్పారు.

సుప్రీంకోర్టు తీర్పులను కాసరీత్యా గుర్తుగా చేయడానికి సిద్ధపడుతూ 107 గురు కాంగ్రెసు సభ్యులు జారీ చేసిన ప్రణాళిక ప్రస్తావిస్తూ క్రమేపీ మాత్రమే జాతిభేదాలు తొలగి ఏకీకృత సామ్యపడాలని న్యాయ స్థానం ఆశిస్తోంది గాని వేగే ఏమీ కాదన్నారు. ఇతరుల భావనలను సానుభూతితో అర్థం చేసుకోవలసిన సమయం అంటూ వుంటే అది యిదే నన్నారు.

జాతి సమస్యల పరిశీలనకు ఉభయ జాతుల నిష్పాక్షిక సంఘం నియమించాలన్న తమ అభ్యర్థనను తిరిగి ప్రకటించారు.

శ్రీ ఈడెన్ అలక

లండన్, మార్చి 14: గ్రీసు కమ్యూనిస్టులపాలు గాకుండా అమెరికా అడ్డుపడ్డదని గ్రీసు ప్రధాని చేసిన ప్రకటనకు బ్రిటిషు ప్రధాని శ్రీ ఈడెన్ అభ్యంతరం చెప్పారు.

"ఇనుపతెర జనుక మాతమైపోకుండ మిమ్మల్ని రక్షించింది యుద్ధకాలపు ప్రధాని శ్రీ చర్చిల్ కాదా?" అని సైప్రస్ పై చర్చలో మాట్లాడుతూ ప్రశ్నించారు. ప్రభుత్వ విధానాలను శ్రీ ఈడన్ నిశితంగా విమర్శించారు.

ఏమయినా సరే సైప్రస్‌లో బ్రిటన్ నిలవ దొక్కుకుని వుండటానికి నిశ్చయించుకుందని శ్రీ ఈడెను సమాధానంగా చెప్పారు.

సైప్రస్ పట్ల బ్రిటిషు విధానాలకు కామన్సు సభ ఆమోదం తెలిపింది.

పుకారియోస్

సెబిలిస్ దీవులు, మార్చి 14: సైప్రెస్ నుంచి బహిష్కృతులైన మతి గురువు మకారియోస్ మరి ముగ్గురు నాయకులు నేడు యిక్కడకు చేరుకున్నారు.

నికోసియాలో విప్లవ చర్యలు

నికోసియాలో ఒక బ్రిటిష్ పోలీసు ఉద్యోగిని విప్లవకారులు కాల్చి చంపారు. కార్మికులు నగరంలో సమ్మెను కొనసాగిస్తూనే వున్నారు. సైనికులు గ్రీకుల యిళ్ళను సోదా చేయడం ప్రారంభించారు.

అమెరికా అధ్యక్షపదవి

ప్రాథమిక ఎన్నికలో నిక్సన్‌కు ఓట్లు

మాంచెస్టర్ (న్యూహాంప్‌షైర్), మార్చి 14: నిన్న జరిగిన అమెరికా అధ్యక్షుడు ప్రాథమిక ఎన్నికలో ఉపాధ్యక్షుడు శ్రీ రిచర్డు నిక్సన్‌కు ఎక్కువ వోట్లు వచ్చాయి. శ్రీ నిక్సన్‌ను ఆయన రిపబ్లికన్ పార్టీ సభ్యులే తీవ్రంగా విమర్శిస్తున్నారు.

శ్రీ ఐసెన్‌హోవరు, శ్రీ కిఫావర్ (డెమొక్రాటిక్ పార్టీ) కూడా యీ పోటీలో గెలిచారు. అధ్యక్ష పదవికి ప్రతిపాదనలు చేసేందుకు ఆగస్టులో సదస్సు జరుగుతుంది. దానికి నిన్న ప్రతినిధులను ఎన్నుకున్నారు.

బొంబాయి మార్కెట్

బొంబాయి, మార్చి 15:

కండి (100 తు.)	177-12-0
బంగారం తులం 1 కి	104-0-0
సబరసు	64-0-0
పేరుకోళగ విత్తులు	88-0-0
ఆవిశె విత్తులు	88-0-0
ఆవిశె నూనె	21-0-0
ఆముదం విత్తులు	
పేరుకోళగ నూనె మణుగు	
సైనర్ విత్తులు	87-12-0

మహాధ్యక్షులు చెప్పుకోవచ్చు

"భాషా ప్రాంతాలుగా రాష్ట్రాన్ని విభజించాలన్న నిర్ణయం వచ్చింది కనుక, ఆ నిర్ణయాన్ని అమలుచేసే సందర్భంలో ఏర్పాటయ్యే ఆస్తులు, అప్పుల సంక్షేమానికి మరొక్కసారి సభ్యులు తమ పాత్రలను విభజించేయవచ్చు. ప్రాజెక్టులు, విశ్వవిద్యాలయం వంటివాటిని ఆస్తులుగా పరిగణించుకొంటాం."

వ్యవసాయాదాయంపై పన్ను

(1 వ పేజీ 6 వ కాలంతరువాయి)

నీటి పారుదల సౌకర్యాలు, విద్యుచ్ఛక్తి అభివృద్ధిరీతిఎట్లా వినియోగమవుతున్నదీ సభ్యులకు వివరించాలి."

"పట్టరీత్యా పెండిరీ ద్రవ్యంగా "హోలీ"కి 1956 సెప్టెంబరు నుంచి నిలవ ఉండిపోవని ప్రజలలో విరివిగా ప్రచారం చేయాలి."

ఆయేటి కాయేడు అమ్మకం పన్ను లయితే పెరిగి పోతున్నవికాని, వాటివల్ల వచ్చే ఆదాయం మాత్రం పెరగడం లేదని శ్రీ సి. హెచ్. వెంకటరామారావు వివరించారు. వ్యవసాయాధారపరులకు జరిగే పశువుల అమ్మకంపై పన్ను వసూలు చేయవద్దని సూచించారు.

అభివృద్ధిపనుల తాలూకు బిల్లులను జిల్లా ట్రెజరీ అధికారులు సకాలంలో మంజూరు చేయకుండా జాప్యం చేస్తున్నారని శ్రీ బి. డి. దేశముఖ్ ఆరోపించారు.

వినియోగదార్ల శ్రేయస్సు దృష్ట్యా అవసరవస్తువులపై పన్ను విధించే విధానాన్ని సరిదిద్దమని శ్రీ కె. వి. నారాయణరెడ్డి విజ్ఞప్తి చేశారు.

దక్కార, బెల్లం, కిరసనాయిలు వంటి వాటిపై పన్ను విధించటం అన్యాయమని శ్రీ అన్నాజీరావు ఘువాసే విమర్శించారు.

ఈ వేళ ప్రసంగించిన ఒక ఒక కాంగ్రెసు సభ్యురాలు శ్రీమతి అళాతాయ్ పటేలుతో కూడా పీంచన్లకాళను విమర్శించారు.

పొట్టి శ్రీరాములు జయంతి

మదరాసు, మార్చి 15. స్వర్గీయ పొట్టి శ్రీరాములు జయంతి 16 వ తేదీ సాయంత్రం 5-45 కు గోవిందప్ప నా

అధికారుల కచేరీ లాంఛనాడంబరం

నాలుగు టైపురైటర్లకోసం ఇచ్చిన ధనంతో ఐదు ఎందుకు కొన్నారు!

కర్నూలు, మార్చి 14: ఉపముఖ్యమంత్రి కర్నూలు హిందీప్రచారక న్యాయకోత్సవంలో మాట్లాడుతూ, సచివాలయంలో 'గడ్డి టేప్' (కచేరి లాంఛనాలు) ఎంతవరకు ఉండాలో, ఎంతవరకు ఉండకూడదో యింకా స్పష్టంగా తేల్చుకోలేకుండా ఉన్నామని, ఒకప్పుడు చూస్తే అది అవసరం అనిపిస్తుందని, ఒకప్పుడు విసుగుపుట్టి మరీ అంతి "ఎర్ర" గా ఉండకుండా ఉంటే బాగుంటుందని అన్నారు.

శ్రీ ఉన్నవ రాజగోపాలకృష్ణయ్య, స్వరాజ్యం వచ్చినతర్వాత కూడా, సచివాలయ నడతిలో మార్పులు వస్తాయి అనుకొంటే, అవేమీ కనిపించడం లేదనడానికి నిదర్శనం ఒక్కటి చెబుతామన్నారు.

మరొకటి సంపాదించడం తప్పు!

మేము రూ 8800 పెట్టి నాలుగు టైపు యంత్రాలు కొనుక్కుంటామంటే వద్దని ప్రభుత్వం మంజూరు చేశారు. మరో ఏభైరూపాయలు పెడితే మాకు, ఐదు యంత్రాలు వచ్చాయి. 'మేము నాలుగే కొనమంటే ఐదు ఎందుకుకొన్నారు?' అని 'మీ సచివాలయం మమ్మల్ని అడిగింది. అసలు పొమ్మనకు ఐదు టైపు యంత్రాలు వస్తుంటే వద్దనడం ఏమి తెలివి అని అడుగుతున్నాను. ఇంక విద్యాలయాల విషయాలలో గూడా మాకు ఇలాటివే ఎదురౌతున్నాయి. ఇతరుల కష్టసుఖాలు కనిపెట్టి గూడా పరిపాలన నడపాలని వివేకవంతులు అనుభవజ్ఞులుఅయిన మంత్రులు ఉన్నా యిలా జరగడము శోచనీయం" అని ఆయన అన్నారు.

ఉపముఖ్యమంత్రి సమాధానము యిస్తూ, మంత్రులకే సచివాలయంలో నిర్బంధాలు తిప్పించుకో వీలులేకుండా ఉన్నదని, తాము మొదటి సారి మంత్రిగావుండి, ఒక ఉత్తర్వు వేస్తే, మళ్లీ మంత్రిఅయి దానిని కదిపేదాకా ఆ ఉత్తర్వు అలాగే నిల్చి ఉన్నదని యీ మార్పు జరగడం కొంత అవసరమని అన్నారు.

"డబ్బు అడుగుతున్నప్పుడు అది భద్రపరిచియోగం అవుతుందో లేదో చూసి వ్యవహారం నడపాలి. అలాంటప్పుడు మా నిబంధనలు అవసరం అనిపిస్తున్నది. మితే కఠినత్వము గోచరిస్తుంది. కాలానుగుణంగా మార్పులసిన అవసరం ఉన్నదేమో అని ఉపముఖ్యమంత్రి అన్నారు.

పండిత్ శ్రీ అఖిలదనందన్ స్నాతకోత్సవానికి అధ్యక్షత వహిస్తూ జాతీయ భాషయిన హిందీకి ఇంకా ఎక్కువ ప్రాధాన్యం విద్యాబోధనలో యివ్వవలసిన అవసరం ఉన్నదని చెప్పారు.

శ్రీ బాలదండ్ర ఆప్టే సదస్యులకు స్వాగతం యిచ్చి ఉపముఖ్యమంత్రికి సన్మానపత్రం సమర్పించారు.

ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ, 20 ఏళ్ళదాకా హిందీని నిర్బంధంగా చేయకుండా, దక్షిణాది ప్రజలు దానిని స్వచ్ఛందంగా నేర్చుకొనే వ్యవధి యివ్వాలని ఆంధ్రప్రభుత్వం ప్రభుత్వ భాషా నిర్ణాయక విచారణసంఘాన్ని కోరిందని తెలియజేశారు.

"తమిళనాడులో, యిప్పటి లాగా మరికొంతకాలం హిందీ ప్రాతిపదికపై ఉండేవారికి వచ్చే ఉద్యోగాలుగూడా మనకు రావచ్చునని ఆశిస్తున్నాము అని ఆయన అనగా, సభలో ఒకరు వారు రాత్రింబగళ్లు చదివి కొద్ది కాలంలో నేర్చుకొంటారు, కాబట్టి ఆ ఆశవద్దు అని అన్నారు.

"పానీ ఆశకూడా పెట్టుకోవద్దని అంటారా? అని ఉపముఖ్యమంత్రి అన్నారు.

ఇక తమకు ఉన్న హిందీ భాషా పాండిత్యాన్ని ఏకరువు పెడుతూ ఉపముఖ్యమంత్రి తాము జైలులోవుండగా ప్రేమచందు నవలలు అన్నీ చదివి జైలు ద్వారం బయటకు వచ్చేసరికి మరచిపోయాను అని అన్నారు. ఇందులో మాకు గురువులు శ్రీ అల్లూరి సత్యనారాయణ అని అన్నారు.

ఉత్తరాదివారు దక్షిణాది భాషలు నేర్చడములో కష్టాలుగమనించి హిందీ వెంటనే నేర్చుకోవాలని అనుకోక ఎవరి వ్యవధి వారికి యివ్వడం మంచిదని, యీవిషయంలో రాష్ట్రపతి, ప్రధానమంత్రి అవలంబిస్తున్న విధానం ప్రశంసనీయమని ఉపముఖ్యమంత్రి అన్నారు.

కుమారి సావిత్రి, శ్రీ కర్మవిద్యార్థుల పక్షాన, బాలసూర్యారెడ్డి అధ్యాపకుల పక్షాన కూర్చాడినతర్వాత జనగణమన గీతంతో సభ ముగిసింది.

సభకు శాసనసభాపతి ఆర్. ఎల్. ఎన్. దొర మంత్రి శ్రీ వి. బి. నాగేశ్వరరావు శాసనసభ్యులు కొందరు హాజరైనారు.

హెూసపేటలో అగ్ని ప్రమాదం

హెూసపేట, మార్చి 12: నిన్న అంతా టాకీస్ సమీపంలోవున్న పూరి గుడిసెలు దాదాపు 20 వరకు దగ్ధమైపోయినవి.

శ్రీకాకుళం బాగువ పారిశ్రామిక విద్యాలయంలో "పీచుపని శిక్షణ విభాగం" భవనానికి గవర్నరు శ్రీ త్రివేదీ మార్చి 6 న ప్రవేశోత్సవం జరిపారు.

శ్రీకాకుళంజిల్లా సోంపేటలో మిషన్ ఆసుపత్రిలో యక్స్‌రే చికిత్సా విభాగాన్ని శ్రీ త్రివేదీ మార్చి 6 న చూశారు.

ఇచ్ఛాపురంలో మార్చి 6 న శ్రీమతి త్రివేదీ ప్రారంభోత్సవం చేసిన ప్రదర్శనలో వ్యవసాయ విభాగం.

పలాసా ఉన్నత పాఠశాలలో స్థానికాభివృద్ధి కార్యక్రమాల క్రింద కట్టుతున్న ఒక కొత్తభవనానికి గవర్నర్ శ్రీ త్రివేదీ మార్చి 6 న శంకుస్థాపన చేశారు.

అల్జీరియా పరిస్థితి

ఈజిప్టు ప్రధానితో ఫ్రెంచి మంత్రి చర్చ

న్యూఢిల్లీ, మార్చి 13: ఫ్రెంచి విదేశాంగమంత్రి శ్రీ క్రిస్టియన్ పినే ఇవాళ న్యూఢిల్లీలో బయలుదేరి కైరోమీదుగా స్వదేశం వెడుతున్నారు.

శ్రీ పినే కైరోలో దిగినప్పుడు కొద్ది గంటలసేపు ఉంటారు. ఆ వ్యవధిలో నే వారు ఈజిప్టు ప్రధాని అబుల్ నజీర్ తో అల్జీరియా పరిస్థితిపై చర్చిస్తారని తెలుస్తోంది. ఈ చర్చలు భారత ప్రధాని శ్రీ నెహ్రూ సూచనపై జరుగుతున్నాయనీ కూడా తెలుస్తోంది.

తిరుగుబాటు అణచడానికి ఫ్రెంచి సన్నాహం

ఆల్జీర్స్, మార్చి 13: అల్జీరియాలో తిరుగుబాటు చేసిన దాదాపు 15 వేల మందిపై తీవ్రచర్యలను తీసుకోడానికి ఫ్రెంచి పాలకులు పెద్దఎత్తున సన్నాహాలుచేస్తున్నారు.

ఇక్కడ నిన్న ఒక్కరోజులో తిరుగుబాటుదారులచర్యలవల్ల 21 మంది మరణించారు.

అయినంపూడి కాలవకు వంతెన

విద్యుచ్ఛక్తిశాఖ మంత్రిచే శంకుస్థాపన

బందరు, మార్చి 10: నిడితాలూరు కోనూరు గ్రామ సమీపంలో అయినంపూడి మురుగు కాలవ వంతెనకు విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి శ్రీ గౌతు లచ్చన్న ప్రారంభోత్సవం చేశారు. నిడుమోలు-కూచిపూడిరోడ్‌తో కోనూరు గ్రామాన్ని కలిపే మట్టిరోడ్డుపైన ఈ వంతెనను గ్రామీణ అభివృద్ధి పథకాన్ని అనుసరించి కోనూరు గ్రామపంచాయతీబోర్డు నిర్మించుతారు. వంతెన శంకుస్థాపనోత్సవం సందర్భంలో నిన్న సాయంకాలం జరిగిన సభకు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు. మంత్రికి పంచాయతీబోర్డు తరపున సన్మానపత్రం సమర్పించారు. జిల్లా కలెక్టరు శ్రీ పి. వి. రత్నం, శ్రీయుతులు కొడాలి ఆంజనేయులు, రాళ్ళపల్లి అచ్యుతరామయ్య, కాకాని వెంకటరత్నం మొదలైనవారుకూడా సభకు వచ్చారు.

గ్రామస్థులు ముందుకువచ్చి అభివృద్ధిపనులలో సహకరించాలని, పనులను మంజూరు చేయడంలో అనవసర కాలయాపన జరగకుండా ప్రభుత్వం చూడాలని శ్రీ బ్రహ్మయ్య అన్నారు.

ఈ వంతెన నిర్మాణ కార్యక్రమాన్ని మొట్టమొదటగా సంకల్పించిన కుత్తిగొండ కృష్ణమూర్తిగారు హైదరాబాద్ నుంచి వస్తూ రైలుప్రమాదంలో లోగడ మరణించారు. శ్రీ కొడాలి ఆంజనేయులు సభలో ఆ విషయం స్మరించి కృషిమూర్తి స్మారకార్థం ఆయన పేరిటనుండు శ్రీ వెంకటేశ్వరరావు ఇప్పుడు ఈ పని కొనసాగించుతున్నందుకు ప్రశంసించారు. శ్రీయుతులు కాకాని వెంకటరత్నం, రాళ్ళపల్లి అచ్యుతరామయ్యగారలు మాట్లాడినతరువాత మంత్రి ప్రసంగించుతూ సన్మానానికి కృతజ్ఞత చెప్పి, ప్రణాళిక పనుల రూపంలో ప్రభుత్వం ఇస్తున్న అవకాశాలను గ్రామస్థులు సక్రమంగా వినియోగించుకోవాలని విజ్ఞప్తిచేశారు. సమైక్యంగా గ్రామాభ్యున్నతికి కృషిచేయమని ప్రజలను అభ్యర్థించి వస్తాత. కావాలని చెప్పగల్గే శక్తులను అరికట్టమని మంత్రి కోరారు. ఆ తరువాత విద్యుచ్ఛక్తి సప్లయి పథకాలను వివరించి కోనూరు గ్రామానికి కూడా త్వరలో విద్యుచ్ఛక్తి సప్లయి కాగలదని ఆశించుతున్నామన్నారు. ప్రజలు ముందుకువచ్చి అభివృద్ధి పనులకు విరాళాలు ఇచ్చి స్వయంగా పనులు జరుపుకోడానికి శ్రద్ధ వహించాలన్నారు. మంత్రి గౌరవార్థం శ్రీ కుత్తిగొండ వెంకటేశ్వరరావుసంచేశారు.

గ్రామ తగాదాలను పట్నాల్లో పరిష్కరించరాదు

సోమరితనం విడిచి కలిసిమెలిసి పని చేయాలని భావే ప్రబోధం

పెద్దపాడు, మార్చి 13: "భారత శిశువు పల్లెపల్లెలలో భారతీయ న్యాయం గోచరిస్తుంది. ఔదార్యం, సహనశీలం, శాంతి పలెలలోనే ఉంది. కానీ యీ సద్గుణాలతోపాటు, కొన్ని దుర్గుణాలు కూడా గ్రామాలకు చేరాయి. గ్రామాలు అభివృద్ధిపొంది, స్వయంపోషకంగా, శాంతి, సౌఖ్యాలతో ఔన్నత్యం పొందలేకపోతున్నాయి" అని ప్రార్థనానంతర సమావేశంలో ఆచార్య వినోబాజీ పేర్కొన్నారు.

గ్రామాలు ఏ విధంగా అభివృద్ధి పొందగలవో వివరించుతూ, పరిస్థితి అత్యవసరమని, గ్రామ తగాదాలను పటణాలకు పోనీయరాదని, గ్రామస్థులందరూ కలిసి మెలసి వుంటూ, తగాదాలను తామే స్వయంగా పరిష్కరించుకోవలెనని చెప్పారు. గ్రామ సంపత్తిని, భూమిని అందరూ పంచుకోవాలనీ, సోమరితనం విడచి గ్రామవృద్ధులను పోషించాలనీ, పరమేశ్వరుని సేవచేస్తూ ఉండాలనీ కోరారు. తమ గ్రామ రాజ్యప్రణాళికను అర్థం చేసికోవడం చేతనే, యిప్పటికి 960 గ్రామాలు దానంగా లభించినాయని తెల్పారు.

ఇక్కడ ఒకరు అర్థ నూట పదహార్లు సమర్పించారు. మాజీ మంత్రి శ్రీ శేషంకర రెడ్డి తమ భూమిలో ఆరభాగం, 60 ఎకరాలు, దాన మిచ్చారు. సమావేశానికి మంత్రి శ్రీ సంజీవయ్య కూడా వచ్చారు.

మైసూర్ బడ్జెట్ చర్చ

ఆటస్థలంలో గార్దభ విహారం

బెంగుళూరు, మార్చి 14: నేడు మైసూరు శాసనసభ బడ్జెట్‌ని చర్చించినప్పుడు శ్రీ మాస్కరెన్హాస్ అనే సభ్యుడు పరిశ్రమల నిర్వహణలో కార్మికులను భాగస్వాములుగా చేయటాన్ని విమర్శించారు. అది 1954 నినాదంగా తియా రెవదని అన్నారు.

పరిశ్రమల పెట్టుబడిలో అణాకూడా ఇవ్వని కార్మికులకు నిర్వహణలో భాగం ఇస్తే, వాన్‌గార్డ్ ఉద్యోగికి మంత్రివర్గంలో భాగం ఇవ్వటం ఇంకా ఎక్కువ సమంజసమని ఆయన అన్నారు.

క్రీడా వినోదాలపట్ల నిరాదరణ

బడ్జెట్‌లో క్రీడాభివృద్ధికి పద్దు పాయం చేయనందుకు ఆయన విమర్శించారు. మైసూరురాష్ట్రంలో క్రీడా వ్యాసంగాల్లో గట్టివారు రావటానికి ఎంతో అవకాశం ఉన్నదనీ, వారికి తగిన అవకాశాలు ఇవ్వాలనీ, భారత క్రీడారంగంలో మైసూరు ప్రతినిధులు తమరాష్ట్రానికి పేరు తెచ్చారనీ ఆయన అన్నారు.

మరొక సభ్యుడు అప్పుడు శోకం కలిగించుకుని బెంగుళూరులో స్టేడియం ఉన్నదనగా, 'అవును ఉన్నది. అందులో గాడిదలు మేస్తున్నాయ్' అని శ్రీ మాస్కరెన్హాస్ జవాబిచ్చారు.

మద్యనిషేధం

శ్రీ ఖుమాముద్ ఇనాం ప్రసంగిస్తూ మద్యనిషేధప్రాంతాల్లో కల్లును అనుమతించాలనీ, అందులో విటమిన్లుఉన్నవి కనుక ఆరోగ్యానికి మంచిదనీ అన్నారు. స్వీడన్‌లో సారాయి మీద భారీగా పన్నులు విధించటంవల్ల సారాయివాడకం 75 శాతంలు తగ్గిపోయిందనీ, ఆ పద్ధతిని అనుసరించటం మంచిదనీ అన్నారు.

శ్రీ శ. పట్టాభిరామన్ ప్రసంగిస్తూ బ్రిటనులో మోస్తరుగా ప్రతి ఒక్క పద్దు మీదనూ వోటుచేసే ఏర్పాటు ఉంటే, చర్చ సవివరంగా ఉంటుందని అన్నారు.

బ్రిటన్ ఉరిశిక్ష రద్దుకు బిల్లు

కామన్సు సభ అమోదం

లండన్, మార్చి 12: బ్రిటన్‌లో ఉరిశిక్షను రద్దుపరచడానికీ, లేదా ప్రస్తుతానికి నిలిపివేయడానికి కామన్సు సభలో అనధికారికత్వా న్యాయకర్తసభ్యు డొకడు ప్రవేశపెట్టిన బిల్లును కామన్సుసభ అమోదించింది. బిల్లుపై అనుకూలంగా 286 వోట్లు, ప్రతికూలంగా 262 వోటు వచ్చాయి. కన్సర్వేటివ్ పక్షానికి (ప్రభుత్వపక్షం) చెందిన ఒకసభ్యుడు ఈ బిల్లును నిరాకరించాలంటూ ప్రవేశపెట్టిన సవరణ వీగిపోయింది.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్.
హెడ్డాఫీసు : బొంబాయి.
నోటీసు

1956 సం. ఏప్రిల్ 1 వ తేదీనుండియు, ఆతర్వాతను మా సంద్యాల, కొత్తూర్, బళ్లారి పే-ఆఫీసులు, 1956 సం. మే 1 వ తేదీనుండియు, ఆతర్వాతను మా దోన్ (ద్రోణాచలం) పే - ఆఫీసు మూసివేయుటకు, కొత్తూర్, బళ్లారి ఆఫీసుల పుస్తకాలలో ఉండే అన్ని అకౌంట్లు ఆనాటికి వున్న ప్రకారం అదేరోజున అనగా 1.4.1956 నే మా ఆదోని ఆఫీసుకు ట్రాన్స్‌ఫర్ చేయుటకు నిర్ణయించటమైనది.

అలాగునే సంద్యాల, దోన్ ఆఫీసుల పుస్తకాలలో గల అకౌంట్లు వరుసగా 1 వ ఏప్రిల్ 1956 న, మరియు 1 వ మే 1956 న ఆనాటికి వున్న ప్రకారం, మా కర్నూలు ఆఫీసుకు మార్చబడును. పైన పేర్కొన్న మా పే-ఆఫీసుల తేలూకు అకౌంట్ల సందర్భంలోనూ, ఇతర వ్యాపార వివరాలలోనూ వ్రాసే ఉత్తర ప్రత్యుత్తరాలు 1956 సం. ఏప్రిల్ 1 వ తేదీ తర్వాత, మరియు 1956 సం. మే 1వ తేదీ తర్వాత పైన తెల్పిన విధంగా, వరుసగా మా ఆదోని, కర్నూలు ఆఫీసులకు వ్రాయవలెను.

1-3-1956. ఎస్. కె. కరంజియా, జెనరల్ మేనేజర్.

భూసంస్కరణలు

వినోబాజీతో కేంద్రమంత్రి చర్చ

కర్నూలు, మార్చి 18: ఆంధ్ర ఆహార, వ్యవసాయశాఖలమంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ ఇక్కడ ఆచార్య వినోబాభావేతో భూమిశిస్తు సంస్కరణలను గురించి చర్చలు జరిపారు.

భూమిఅనేది వ్యక్తులకు చెందకూడదని శ్రీ వినోబాజీ అభిప్రాయం. కాని ఆనిర్ధారణాలు ఆచరణసాధ్యం కాకపోవచ్చు. భారతప్రభుత్వంమాత్రం కమతాల ప్రమాణాలు నిర్ణయించి, పెద్ద భూస్వాములవద్ద ఈ ప్రమాణాలకుమించి వున్న భూములు తీసుకుని లేని వ్యవసాయదార్లకు ఇవ్వాలనుకుంటోంది.

ఇందుకు గాను భూస్వాములకు పరిహారం ఇవ్వడానికి వీలుగా, ఎవరికి భూములిస్తారో వారి వద్ద దీర్ఘకాలిక వాయిదాలమైన కొంతధనం తీసుకోవలసి వుంటుందని శ్రీ జైన్ అన్నారు.

ప్రభుత్వం ఈసందర్భంలో గ్రామ యూనిట్టు, కనిష్ఠప్రమాణాల నిర్ణయము, భూదానోద్యమంతో ప్రభుత్వ సంస్కరణల సమన్వయం, శిస్తువిధానాలను పరిశీలించడానికి శాసనసంఘాలను నియమించారనీ, వాని నివేదికలు క్రమేణా అందుతాయనీ చెప్పారు.

సహకారవిధానంపై పెట్టుబడిని కర్షకులకు అందచేసే కార్యక్రమం ప్రధానంగా ప్రభుత్వం పరిగణిస్తోందన్నారు. గండ్రోప్రణాళిక కాలంలో క్షేమంతటా మూడోవంతో నాలుగోవంతో భూమికి పెద్దపెద్ద సహకార సంస్థలు స్థాపింపచెయ్యాలని ప్రభుత్వం తలపెట్టిందన్నారు.

చీనాలో సహకార వ్యవసాయం, సహకార వ్యవసాయికవస్తు వాణిజ్యం ఎలా సాగుతున్నాయో పరిశీలించడానికి మనదేశంనుంచి సహకారోద్యమ కొరులను పంపాలని ప్రభుత్వం తలపెట్టిందని శ్రీ జైన్ చెప్పారు.

హైదరాబాదు వ్యవసాయ మంత్రి డా॥ చెన్నారెడ్డిగూడా శ్రీ వినోబాజీని ఇక్కడ సందర్శించారు.

ఆలయ పరిపాలన

ఆగమ పండితుల సలహా

తిరుపతి, మార్చి 13: ఆలయ పరిపాలనలో ఆగమ పండితుల సలహా తీసుకోవలసి వుంటుందని ఆలయ పరిపాలనా సంఘం అధ్యక్షులు శ్రీ కె. వి. రమణాచారి అన్నారు.

ఆలయ పరిపాలనా సంఘం సమావేశం ఇక్కడ జరిగింది. ఆలయ పరిపాలనా సంఘం అధ్యక్షులు శ్రీ కె. వి. రమణాచారి, సభ్యులు శ్రీ ఎ. సుబ్బారావు, శ్రీ ఎ. సుబ్బారావు, శ్రీ ఎ. సుబ్బారావు,